# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 201 (కాంప్లిమెంటరీ కాపీ) 1-5 - 2024 పేజీలు : 14

Digital Edition





## కేసీఆర్‌కు నో ఎంట్రీ ..

# ఇక నీ జీవితంలో పదవిని కళ్లతో చూడలేవ్.

- ఆయన్ను ఇండియా కూటమిలో కలవనివ్వం
- ఆ ఇంటిపైవాలిన కాకి కాంగ్రెస్ గోడపై వాలితే కాల్చి పడేస్తాం
- పన్నెండు సీట్లు వస్తే బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందా?
- కేసీఆర్.. ఇక నీ జీవితంలో పదవిని కళ్లతో చూడలేవ్
- ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణకు ఇచ్చింది గాడిద గుడ్డే
- గుజరాత్ పెత్తనానికి.. తెలంగాణ పౌరుషానికి మధ్య పోరు
- బీజేపీ గెలిస్తే రిజర్వేషన్లు రద్దు కేసీఆర్ తిట్టే తిట్లే మోదీ తిట్టారు
- జమ్మికుంట, రేగొండ, బాలాపూర్, ఎన్టీఆర్ నగర్‌ల్లో రేవంత్

కరీంనగర్, భూపాలపల్లి, హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 30 : కేసీఆర్‌ను ఇండియా కూటమిలోకి రానివ్వబోమని.. ఆయనఇంటి మీద వాలిన కాకి కాంగ్రెస్ గోడ మీద వాలినా కాల్చివేస్తామని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కేసీఆర్ బీజేపీతో చీకటి ఒప్పందం కుదుర్చుకుని కాంగ్రెసను ఓడించేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. అందుకే ఆయన ఖమ్మం సభలో.. కాంగ్రెసకు ఈ ఎన్నికల్లో 40 సీట్లు రావని, బీజేపీకి 200 సీట్లలోపే వస్తాయని, రాష్ట్రంలో తమకు 12 సీట్లు ఇస్తే సంకీర్ణంలో చేరి నామాను కేంద్రమంత్రి చేస్తామని అన్నారని దుయ్యబట్టారు. వివరాలు 2లో



## మెదక్ అభివృద్ధికి

# కాంగ్రెస్సే అడ్డు

- సిద్దిపేట-మనోహరాబాద్ రైల్వేలైన్‌కు స్థలమివ్వని రాష్ట్ర ప్రభుత్వం
- ఇదీ రేవంత్‌కు ఈ ప్రాంతంపై ఉన్న ప్రేమ..
- సంగారెడ్డి-అకోలా, మెదక్-భైంసా హైవేలు వేసింది మేమే
- జాతీయ రహదారితో అందోలు, నారాయణఖేడ్, జుక్కల్ సెగ్మెంట్లకు మహర్దశ
- 'అమృత్ స్టేషన్'గా జహీరాబాద్ రైల్వేస్టేషన్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

జోగిపేట, ఏప్రిల్ 30: ఉమ్మడి మెదక్ జిల్లాను ఎంతగా అభివృద్ధి చేయాలని తాము ప్రయత్నించినా.. రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మోకాలడ్డుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. వివరాలు 2లో



# కేసీఆర్‌కు నో ఎంట్రీ ..ఇక నీ జీవితంలో పదవిని కళ్లతో చూడలేవ్.

ఆయన్ను ఇండియా కూటమిలో కలవనివ్వం
ఆ ఇంటిపైవాలిన కాకి కాంగ్రెస్ గోడపై వాలితే కాల్చి పడేస్తాం
పన్నెండు సీట్లు వస్తే బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందా?
కేసీఆర్.. ఇక నీ జీవితంలో పదవిని కళ్లతో చూడలేవ్
ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణకు ఇచ్చింది గాడిద గుడ్డే
గుజరాత్ పెత్తనానికి.. తెలంగాణ పౌరుషానికి మధ్య పోరు
బీజేపీ గెలిస్తే రిజర్వేషన్లు రద్దు కేసీఆర్ తిట్టే తిట్లే మోదీ తిట్టారు
జమ్మికుంట, రేగొండ, బాలాపూర్, ఎన్టీఆర్ నగర్‌లో రేవంత్

కరీంనగర్, భూపాలపల్లి, హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 30 :

కేసీఆర్‌ను ఇండియా కూటమిలోకి రానివ్వబోమని.. ఆయనఇంటి మీద వాలిన కాకి కాంగ్రెస్ గోడ మీద వాలినా కాల్చివేస్తామని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కేసీఆర్ బీజేపీతో చీకటి ఒప్పందం కుదుర్చుకుని కాంగ్రెసను ఓడించేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. అందుకే ఆయన ఖమ్మం సభలో.. కాంగ్రెసకు ఈ ఎన్నికల్లో 40 సీట్లు రావని, బీజేపీకి 200 సీట్లలోపే వస్తాయని, రాష్ట్రంలో తమకు 12 సీట్లు ఇస్తే సంకీర్ణంలో చేరి నామాను కేంద్రమంత్రి చేస్తామని అన్నారని దుయ్యబట్టారు.

"బీఆర్ఎసకు 12 సీట్లు వస్తే కేంద్రంలో అధికారంలోకి వస్తుందా?" అని రేవంత్ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మంగళవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో, భూపాలపల్లి జిల్లా రేగొండలో జరిగిన జనజాతర సభల్లో, హైదరాబాద్‌లోని బాలాపూర్, ఎన్టీఆర్‌నగర్‌లో నిర్వహించిన రోడ్‌షోల సందర్భంగా ప్రసంగించారు. ఈ ఎన్నికల్లో తెలంగాణ పౌరుషాన్ని గుజరాత్‌కు చేరే విధంగా చాటాలని పిలుపునిచ్చారు. బీజేపీ వాళ్లు సూరత్‌కు పారిపోయే విధంగా తీర్పు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. పదేళ్ల పాలనలో తెలంగాణకు మోదీ ఇచ్చింది ఏం లేదని, ఇక్కడి (కరీంనగర్) ఎంపీ బండి సంజయ్ తెచ్చింది ఏం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

60 ఏళ్ల తెలంగాణ ఆకాంక్షను, 1200 మంది తెలంగాణ బిడ్డల బలిదానాలను అవమానపరిచే విధంగా మోదీ పార్లమెంట్‌లో మాట్లాడితే ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఏం మాట్లాడకుండ మౌనంగా ఎందుకు ఉన్నారో చెప్పాలని ప్రశ్నించారు. అప్పట్లో.. పేదోళ్ల బిడ్డ అని, గుండో, అరగుండో అని బండికి ప్రజలు ఓటేశారని.. నిజామాబాద్ గుండుగానీ, కరీంనగర్ అరగుండు గానీ తెలంగాణకు తెచ్చింది ఏమి లేదని విమర్శించారు. మోదీ జాతీయ ప్రాజెక్టు ఇవ్వలేదని, ఐటీఐఆర్, కారిడార్ ఇవ్వలేదని, రాష్ట్రానికి ఆయన ఇచ్చింది గాడిద గుడ్డు అని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన సభకు హాజరైన ప్రజలకు గాడిద గుడ్డు అన్ని రాసి ఉన్న ఓ వస్తువును చూపించారు.

కర్ణాటకకు చెంబు, ఏపీకి మట్టి, చెంబెడు నీళ్లు ఇచ్చి తెలంగాణకు గాడిదగుడ్డు ఇచ్చారని ఎద్దేవా చేశారు. అయోధ్య రాముడి కల్యాణానికి 15 రోజుల ముందే ఊరూరా అక్షింతలు పంపిణీ చేశారని, కల్యాణం జరక్కముందే అక్షింతలు ఎక్కణ్నుంచి వచ్చాయని రేవంత్ ప్రశ్నించారు. హిందూ సంప్రదాయాలను దెబ్బతీసేలా ముందస్తుగా అక్షింతలను పంచి శ్రీరాముడిని అవమానించారని మండిపడ్డారు.దేవుడు గుడిలో, భక్తి గుండెల్లో ఉండాలని.. కానీ గుండు, అరగుండు బజార్లలో, బస్టాండ్లలో దేవుడి బొమ్మపెట్టి చిల్లర పైసలు అడుక్కున్నట్లు ఓట్లను అడుక్కుంటున్నారని విమర్శించారు.

కాంగ్రెస్ ఇచ్చిన రిజర్వేషన్లను..

అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రకారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించిందని రేవంత్ గుర్తు చేశారు. బీజేపీ మళ్లీ గెలిస్తే దళితులు, గిరిజనులు, బీసీలపై సర్జికల్ స్ట్రైక్ చేసి రిజర్వేషన్లను రద్దు చేస్తుందని హెచ్చరించారు. రిజర్వేషన్లను ఎందుకు రద్దు చేయాలనుకుంటున్నారో ఈ గడ్డపైకి వస్తున్న మోదీ చెప్పాలని డిమాండ్ చేశారు. తన కోసం ఢిల్లీ పోలీసులు వస్తున్నారని.. పదేళ్లు కేసీఆర్ ఇదే విధంగా ఏసీబీ పోలీసులు, విజిలెన్స్‌తో తనను వేధించి కేసులు పెట్టి జైలుకు పంపిస్తే చివరి ఏమైందని... నడుము విరిగి కేసీఆర్ మూలకుపడ్డారన్నారు. కేసీఆర్, కేటీఆర్ కారు ఖరాబైందని, షెడ్డుకు పోయిన ఆ కారు మళ్లీ రాదని, తూకం వేసి అమ్మాల్సిందేనని ఎద్దేవా చేశారు. మహబూబ్‌నగర్, చేవేళ్ల, మల్కాజిగిరి, భువనగిరి, జహీరాబాద్, కరీంనగర్, నిజామాబాద్ సీట్లలో బీజేపీని గెలిపించేలా.. ఖమ్మం, నల్లగొండ, మెదక్‌లో బీఆర్ఎసను గెలిపించేలా ఆ పార్టీల మధ్య చీకటి ఒప్పందం కుదిరిందని ఆరోపించారు. ఆగస్టు 15లోపు రైతులకు రుణమాఫీ చేస్తానని, వేములవాడ రాజన్న సాక్షిగా చెబుతున్నానన్నారు. కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును లక్ష మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## అమిత్ షాకు కేసీఆర్ ఆవహించినట్టు..

వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యకు మద్దతుగా భూపాలపల్లి జిల్లా రేగొండలో నిర్వహించిన జనజాతర సభలో పాల్గొన్న రేవంత్.. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్నా జయశంకర్ పుట్టిన గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా కూడా మార్చలేదని దుయ్యబట్టారు. తాము అధికారంలోకి రాగానే దానిని నెరవేర్చామని గుర్తుచేశారు. రిజర్వేషన్ల రద్దుకు కేంద్రం చేస్తున్న కుట్ర గురించి ప్రశ్నిస్తే అమిత్‌షాకు కేసీఆర్ ఆవహించినట్టు ఉందని.. అందుకే కేసీఆర్ తరహాలో తనపై తప్పుడు కేసులు పెట్టి నిర్బంధించేందుకు, ఢిల్లీ పోలీసులను గాంధీభవన్‌కు పంపి అరెస్టు చేయించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు.

గుజరాత్ పెత్తనమో, తెలంగాణ ప్రజల పౌరుషమో ఈ ఎన్నికలు తేల్చనున్నాయని అన్నారు. రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర ఈ గడ్డకుందని, ఢిల్లీ పోలీసులనే కాదు.. సరిహద్దుల్లో ఉన్న సైన్యాన్ని తెచ్చుకున్నా భయపడేదేలేదన్నారు. కడియం కావ్యను 2 లక్షల మెజారిటీతో గెలిపించాలని, వరంగల్‌ను అభివృద్ధి చేసే బాధ్యత తానే తీసుకుంటానని ప్రకటించారు. సీఎం సభ సందర్భంగా వేదికపై ఏర్పాటుచేసిన గాడిద గుడ్డు ఆకారం గురించి ప్రజలు విశేషంగా చర్చించుకున్నారు.

## కేసీఆర్ తిట్లే మోదీ తిట్టారు..

చేవేళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రాత్రి బాలాపూర్‌లో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొన్న రేవంత్.. రోజూ తనను కేసీఆర్ తిట్టే తిట్లనే మోదీ తిట్టారని, కేసీఆర్ స్పీచ్‌ను ఎత్తుకపోయి రఘునందన్‌రావు మోదీకిచ్చినట్లు తనకు అనుమానమున్నదని ఎద్దేవా చేశారు. బస్సుయాత్రలో కేసీఆర్ తాను చేసినది చెప్పుకోకుండా.. వంద రోజుల్లో రేవంత్ ఏమి చేయలేదని, అర్జెంట్‌గా తాను ముఖ్యమంత్రి కావాలంటున్నారని ధ్వజమెత్తారు. కానీ.. తాను వందలాది మంది పిల్లలను బలిచ్చిరాలేదని, ఉద్యమం ముసుగులో తెలంగాణను దోపిడీ చేసి రాలేదని మండిపడ్డారు.

"అల్లాటప్పాగా రాలే బిడ్డా.. అనుకుంటే దిగడానికి.. ఏదో తమాషా అనుకుంటున్నావ్.. ఏడాది తిరిగే లోపు మళ్ల సీఎం అయితానని.. ఏడాది కాదు నీ జీవితంలో పదవనేదే లేదు. ఇక పదవిని కళ్లతో చూడలేవ"ని కేసీఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. డిసెంబరులో కేసీఆర్ ఓటమితో ఆట అయిపోలేదని.. ఫైనల్‌లో తెలంగాణ వర్సెస్ గుజరాత్ టీమ్ అని.. తెలంగాణ టీమ్‌కు రాహుల్, రేవంత్ కెప్టెన్ అయితే.. గుజరాత్ టీమ్‌కు మోదీ, అమిత్ షా కెప్టెన్‌లని సీఎం అన్నారు. ఈ ఆటలో గెలువలేనని మోదీకి తెలిసే.. రాష్ట్రానికి ఢిల్లీ పోలీసులను పంపారన్నారు. దాడులు చేసి, కేసులు పెట్టి వేధిస్తే కేసీఆర్‌కు పట్టిన గతే మోదీకి పడుతుందన్నారు. తెలంగాణోళ్లకు గాడిద గుడ్డు.. గుజరాత్‌కు బంగారు గుడ్డా? అని విమర్శించారు. "నన్ను తిట్టనీకి ఢిల్లీ నుంచి ఏడు విమానాల్లో రావాలా.? ఇక్కడ ఉన్న కేసీఆర్, మీ కిషన్‌రెడ్డి చేస్తున్నదదే కదా?" అని మోదీని ఉద్దేశించి రేవంత్ వ్యాఖ్యానించారు.

# మూడో వంతులోనూ మూడో వంతే!



లోక్‌సభ ఎన్నికల్లో మహిళలకు టికెట్లు ఆరే..
కాంగ్రెస్-3, బీజేపీ-2, బీఆర్ఎస్ ఒక్కటే
2014లో ఒక్కరు.. 2019లో ఐదుగురికి చాన్స్

హైదరాబాద్, ఏప్రిల్ 30 :

మహిళ అధినేతగా ఉన్న పార్టీ ఒకటి! మహిళలకు పార్లమెంటులో 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చట్టం చేసిన పార్టీ మరొకటి! మహిళా రిజర్వేషన్ల కోసం పోరాటం చేసిన పార్టీ ఇంకొకటి! అన్ని పార్టీలూ మహిళలకు రిజర్వేషన్‌పై పలవరించినవే!

పార్లమెంటు ఎన్నికలు వచ్చేసరికి వాటి అసలు రంగు బయటపడిపోయింది! మహిళలకు 33 శాతం కాదు కదా.. అందులో మూడో వంతు కూడా ఇవ్వలేదు! అన్ని పార్టీలూ కలిపి వారి కోటాలో మూడో వంతు ఇచ్చాయంతే!

రాష్ట్రంలో 17 పార్లమెంటు స్థానాలు ఉన్నాయి. మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను పరిగణనలోకి తీసుకుంటే.. ఒక్కో పార్టీ ఆరుగురి చొప్పున మహిళలకు అవకాశం ఇవ్వాలి. మూడు ప్రధాన పార్టీల నుంచి మొత్తం 18 మంది పోటీలో ఉండాలి. కానీ, మూడు పార్టీలూ కలిపి ఎంత మందికి అవకాశం ఇచ్చాయో తెలుసా!

కేవలం ఆరుగురికి! వీరిలోనూ.. కాంగ్రెస్ పార్టీ ముగ్గురికి టికెట్ ఇవ్వగా.. బీజేపీ ఇద్దరిని బరిలోకి దించింది.

మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనన్నే డిమాండ్‌ను భుజానికెత్తుకున్న బీఆర్ఎస్ కేవలం ఒక్కరికి మాత్రమే టికెట్ ఇచ్చింది.కాంగ్రెస్ నుంచి ఆదిలాబాద్‌లో ఆత్రం సుగుణ, మల్కాజ్‌గిరిలో పట్నం సునీతా మహేందర్ రెడ్డి, వరంగల్‌లో కడియం కావ్యకు అవకాశం ఇవ్వగా, మహబూబాబాద్ స్థానం నుంచి సిటింగ్ ఎంపీ మాలోత్ కవితకే బీఆర్ఎస్ మరోసారి టికెట్ ఇచ్చింది. హైదరాబాద్ స్థానం నుంచి కొంపెల్లి మాధవీలత, మహబూబ్‌నగర్ నుంచి మరోసారీ డీకే అరుణకు బీజేపీ టికెట్లు ఇచ్చింది.

కాకపోతే.. 2014 నుంచి సంఖ్యాపరంగా పరిశీలిస్తే మాత్రం మొత్తంగా మహిళలు పోటీ చేసే స్థానాలు పెరిగాయి. 2014లో ఒకే ఒక్కరికి బీఆర్ఎస్ అవకాశం ఇవ్వగా.. 2019లో ఐదుగురికి మూడు పార్టీలూ కలిపి టికెట్లు ఇచ్చాయి.

# మెదక్ అభివృద్ధికి కాంగ్రెస్సే అడ్డు

సిద్దిపేట-మనోహరాబాద్ రైల్వేలైన్‌కు స్థలమివ్వని రాష్ట్ర ప్రభుత్వం
ఇదీ రేవంత్‌కు ఈ ప్రాంతంపై ఉన్న ప్రేమ..
సంగారెడ్డి-అకోలా, మెదక్-భైంసా హైవేలు వేసింది మేమే
జాతీయ రహదారితో అందోలు, నారాయణఖేడ్, జుక్కల్ సెగ్మెంట్లకు మహర్దశ
'అమృత్ స్టేషన్'గా జహీరాబాద్ రైల్వేస్టేషన్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

జోగిపేట, ఏప్రిల్ 30: ఉమ్మడి మెదక్ జిల్లాను ఎంతగా అభివృద్ధి చేయాలని తాము ప్రయత్నించినా.. రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మోకాలడ్డుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. అందోలు సెగ్మెంట్ పరిధిలోని అల్లాదుర్గం మండలం చిల్వర్ చౌరస్తా వద్ద మంగళవారం నిర్వహించిన బీజేపీ ప్రచార (విశాల్ జన) సభలో ఆయన ప్రసంగించారు. అభివృద్ధిపై తమకు చిత్తశుద్ధి ఉండడంతోనే సంగారెడ్డి-అకోలా హైవేను అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. దీంతో రహదారి సౌకర్యం మెరుగుపడి సంగారెడ్డి, అందోలు, నారాయణఖేడ్, జుక్కల్ సెగ్మెంట్లు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. ఇప్పటికే పూర్తిచేసిన హైదరాబాద్-మెదక్ జాతీయ రహదారికి అనుసంధానంగా మెదక్-ఎల్లారెడ్డి-బోధన్-భైంసా రోడ్డును కూడా జాతీయ రహదారిగా గుర్తించి విస్తరిస్తున్నామని తెలియజేశారు. ఈ రోడ్డు అభివృద్ధితో మెదక్, కామారెడ్డి, నిర్మల్ జిల్లాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. లోక్‌సభ నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్‌లోని రైల్వేస్టేషన్‌ను అమృత్ రైల్వే స్టేషన్‌గా గుర్తించి తీర్చిదిద్దామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుంటే.. కాంగ్రెస్ మాత్రం సహకరించడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఉమ్మడి జిల్లా అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. అందుకే ఈప్రాంతాన్ని అభివృద్ధి చేసే పనులను రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కారు అడ్డుకుంటున్నదని మోదీ మండిపడ్డారు. మనోహరాబాద్-సిద్దిపేట-సిరిసిల్ల-కొత్తపల్లి రైల్వేలైన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదని ఆరోపించారు. రైల్వేస్టేషన్లకు స్థలం ఇవ్వడం లేదన్నారు. అలాగే, పొరుగున ఉమ్మడి వరంగల్ జిల్లాలో వనదేవతలైన సమ్మక్క-సారక్కల పేరిట గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామన్నా రేవంత్ ప్రభుత్వం అడ్డుకుంటున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. యూనివర్సిటీకి రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించడం లేదని ప్రధాని ఆరోపించారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ జహీరాబాద్ అభ్యర్థి బీబీపాటిల్, మెదక్‌లో పోటీ చేస్తున్న రఘునందన్ రావులను భారీ మెజారిటీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థులు బీబీ పాటిల్, రఘునందన్‌రావు, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, ఉపాధ్యక్షుడు ఆర్.ప్రభాకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి అనంతరావు కులకర్ణి, నాయకులు ప్రభాత్, జగదీశ్వర్, గంగా జోగినాథ్, రవిశంకర్, గాజుల నవీన్, సత్యం, జగన్నాథం, పులుగు గోపి, గాజుల అనిల్, ఉల్వల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## జోర్దార్‌గా బీజేపీ సభ

అందోలు సెగ్మెంట్ పరిధిలోని అల్లాదుర్గం మండలం చిల్వర్ చౌరస్తా వద్ద మంగళవారం నిర్వహించిన విశాల్ జనసభ బీజేపీ శ్రేణుల్లో జోష్ నింపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరైన ఈసభకు కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. సాయంత్రం 4:53 నిమిషాలకు చిల్వెర చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద హెలికాప్టర్ దిగిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ రెండు నిమిషాల్లో వేదిక పైకి చేరుకున్నారు. ఎండ తీవ్రత, ఉక్కపోతను కూడా లెక్క చేయకుండా వేలాదిగా జనం తరలిరావడంతో మోదీ సంతోషం వ్యక్తం చేశారు. వేదికపై ప్రధానిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీపాటిల్ సత్కరించి జ్ఞాపిక అందజేశారు. మోదీ ప్రసంగించేందుకు సిద్ధమవడంతో మోదీ.. మోదీ.. అంటూ నినాదాలతో సభ దద్దరిల్లింది. మోదీ ప్రసంగాన్ని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ తెలుగులోకి అనువదించారు. 45 నిమిషాలు కొనసాగిన ప్రధానమంత్రి ప్రసంగానికి అడుగడుగున జనం హర్షధ్వానాలు, జైశ్రీరాం.. జై మోదీ అంటూ నినాదాలతో హోరెత్తించారు.

# ఈడీ, ఐటీని దించండి.. మోదీ సర్కార్‌కు కేసీఆర్ డిమాండ్.

'ఆర్ఆర్ ట్యాక్స్' నిజమైతే రేవంత్ రెడ్డిపై దర్యాప్తు చేయించండి
స్వతంత్ర వ్యవస్థలన్నీ కేంద్రం అధీనంలోకి
గోదావరి నీటిని కర్ణాటక, తమిళనాడుకు తరలించేందుకు మోదీ కుట్ర చేస్తున్నారు
అడ్డగోలు హామీలతో ఓట్లు కొల్లగొట్టి.. రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్
ఉచిత బస్సు ప్రయాణం పేరుతో ఆటోవాలాల బతుకులు ఛిద్రం చేశారు
బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఓటేస్తే గోదాట్లో వేసినట్లే: బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్
కొత్తగూడెంలో రోడ్ షో, కార్నర్ మీటింగ్

కొత్తగూడెం, ఏప్రిల్ 30:

తెలంగాణ ప్రాంతంలోని గోదవరి నది జలాలను తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు తరలించేందుకు ప్ర?ధాని నరేంద్ర మోదీ కుట్రలు చేస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణలో 'ఆర్ఆర్ ట్యాక్స్'ను వసూలు చేస్తున్నారంటూ మోదీ అన్నారని.. అదే నిజమైతే ఈడీ, ఐటీ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డిపై దర్యాప్తు జరిపిస్తారా? అని ప్రశ్నించారు. దేశంలో గత పదేళ్లుగా మోదీ దుర్మార్గమైన పాలన కొనసాగించారని ఆరోపించారు. స్వతంత్రంగా వ్యవహరించే వ్యవస్థలన్నింటినీ కేంద్ర సర్కారు తన అ?ధీనంలోకి తెచ్చుకొని ఇష్టారీతిగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.

రాష్ట్రంలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు హామీలతో అరచేతిలో వైకుంఠం చూపి, ఓట్లు కొల్లగొట్టి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీల కథ ముగిసిపోయిందని... లోక్‌సభ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు ఓట్లు వేస్తే.. గోదావరిలో వేసినట్లేనని చెప్పారు. ఎన్నికల్లో.. అటు కేంద్రంలో ఉన్న బడాభాయ్‌ని, రాష్ట్రంలో ఉన్న చోటాభాయ్‌ని ఓడించాలని పిలుపునిచ్చారు. మంగళవారం రాత్రి కొత్తగూడెంలో నిర్వహించిన రోడ్ షో, కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్ ప్రసంగించారు. పాలన సౌలభ్యం కోసం రాష్ట్రంలో జిల్లాలను తాము పెంచామని.. అయితే ఆ పెంచిన జిల్లాలను తీసేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచిస్తోందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా రేవంత్ ప్రభుత్వం నెరవేర్చలేదని మండిపడ్డారు.

ఆరు గ్యారెంటీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. 'రైతుబంధు వచ్చిందా? కల్యాణ లక్ష్మి వచ్చిందా? తులం బంగారం అన్నారు.. ఇచ్చారా? మహిళలకు రూ.2,500 వస్తున్నాయా? రూ.2లక్షల రుణం మాఫీ చేశారా?.. అని ప్రజలను ప్రశ్నించారు. రాష్ట్రంలో సాగు కోసం 24 గంటల విద్యుత్తు ఇవ్వడం లేదని, తమ హయాంలో రెప్పపాటు కూడా కరెంట్ పోలేదని పేర్కొన్నారు. రైతుల పొలాలు ఎండిపోతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. స్కాలర్‌షిపులు, ఫీజు రీయంబర్స్‌మెంట్ రావడం లేదని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటుచేసి, ఆటోవాలాల బతుకులను ఛిద్రం చేశారని, వారు ఆత్మహత్య చేసుకునే స్థాయికి పరిస్థితిని తీసుకొచ్చారని విమర్శించారు.

సింగరేణి బొగ్గుబావులను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్రం కుట్ర పన్నిందని, దీన్ని తాము వ్యతిరేకించి పోరాటం జరపడం ద్వారా సింగరేణి సంస్థను కాపాడామని చెప్పారు. అన్ని రకాలుగా సింగరేణి కార్మికుల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేశామని పేర్కొన్నారు. స్థానిక రైతాంగం కోసం సీతారామప్రాజెక్టును అద్భుతంగా నిర్మించామని చెప్పారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను గెలిపిస్తే వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు పెడతారని



హెచ్చరించారు.

కాగా యాత్ర సందర్భంగా కొత్తగూడెంలో కేసీఆర్ బస్సు పై నుంచి కిందపడబోయారు. గుర్తించిన సిబ్బంది కేసీఆర్‌ను పట్టుకోవడంతో ప్రమాదం తప్పింది. కార్నర్ మీటింగ్ అనంతరం కొత్తగూడెంలోని ఇల్లెందు అతిథి గృహంలో రాత్రి బసచేశారు. బుధవారం ఉదయం కొత్తగూడెం నుంచి కేసీఆర్ మహబూబాబాద్ నియోజకవర్గానికి వెళ్లనున్నారు. కాగా సోమవారం రాత్రి ఖమ్మంలో బస చేసిన కేసీఆర్, సీపీఐ సీనియర్ నేత పువ్వాడ నాగేశ్వరరావు ఇంటికి వెళ్లారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన్ను కేసీఆర్ పరామర్శించారు.

## రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్

### తెలంగాణా శాఖ ఇంచార్జ్ గా మేకల వివేక్ యాదవ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

ఆర్థిక సమానత్వమే లక్ష్యం గా ఉద్యమిసున్న రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) పార్టీలో మేకల వివేక్ యాదవ్ చేరారు. ఈ మేరకు రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్తాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ తెలంగాణా రాష్ట్ర శాఖ కు ఇంచార్జ్ గా వివేక్ యాదవ్ ను నియమించినట్లు ఆ పార్టీ సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్బంగా వివేక్ యాదవ్ మాట్లాడుతు నాపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేత మేడా శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. నన్ను అడుగడుగునా ప్రోత్సహిస్తు నా రాజకీయ ఎదుగుదలకు ఎంతగానో నన్ను వెన్నుతట్టి ముందుకు నడిపిస్తున్న ఏ.యు.ఎఫ్ చైర్మన్, ప్రముఖ తెలుగు సినీ హీరో రామ్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అర్పిసి పార్టీని పూర్తి స్థాయిలో బలోపేతం చేయటానికి అ విశ్రాంతంగా శ్రమిస్తానని,తెలంగాణలో పేదరికం లేని సమాజాన్ని సాధిస్తాం అని తెలంగాణా రాష్ట్ర శాఖ కు ఇంచార్జ్ గా వివేక్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ బాధ్యత వివేక్ యాదవ్ అప్పగించిన రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ రాష్ట్ర అధిష్టానానికి వి. నరేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్ ఎస్ సి. ఫలితాల్లో ర్యాంకు లు సాధించిన గాయత్రి విద్యార్థులు.

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 30 ప్రజా గొంతుక ప్రతినిధి



మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎస్ఎస్సి ఫలితాల్లో వలిగొండ మండల కేంద్రంలోని గాయత్రి స్కూలు విద్యార్థిని. పదవ తరగతి ఫలితాల్లో 10/10 సాధించిన ఎడ్ల సంజయ్ రెడ్డిని, 9:8 గరిషే భావన, 9:8 మునీర్ పాషా, సాధించిన విద్యార్థులను తల్లిదండ్రులని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనురాధ మాట్లాడుతూ 100/ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్, తౌటమ్ నరహరి, వైస్ చైర్మన్ పడమటి మురళీధర్ రెడ్డి, కార్యదర్శి భీమిడి యాదిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కొంతం బిక్షపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పాలకూర వెంకటేశం, భీమిడి కవిత, గుండ్ల రమ, లక్ష్మణ్, నవీన్ రెడ్డి, రమేష్, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మండుటెండలు సైతం లెక్కచేయకుండా ప్రచార పర్వంవంశీచంద్ రెడ్డి గెలుపే లక్ష్యం



కాంగ్రెస్ గెలుపు కోసం కొత్తూరు మండలంలో

విస్తృతంగా ప్రచారం చేస్తున్న కేశంపేట జెడ్పిటిసి

కొత్తూరు మండల ఎన్నికల ఇన్చార్జిగా కేశంపేట జెడ్పిటిసి తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి

ఊరూరా ప్రజల నీరాజనం... గడపగడపకు పథకాల ప్రచారం

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి గెలుపు లక్ష్యంగా కొత్తూరు మండలం ఎన్నికల ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న కేశంపేట జడ్పిటిసి తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి మండుట ఎండలో సైతం మంగళవారం కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి, ఆధ్వర్యంలో మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని మల్లాపూర్, మల్లాపూర్ తాండ, మక్తగూడ, గూడూర్ గ్రామాలలో గడప గడపకు తిరిగి కాంగ్రెస్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని గెలిపించుకొనీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టే అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామానికి వచ్చిన ఆమెకు ప్రజలు నీరాజనం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రఘు తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్గమ్మ పండుగ లో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి



పెద్దవంగర ఏప్రిల్ 30(ప్రజా గొంతుక )

పెద్దవంగర మండలం లో దుర్గమ్మ పండుగ సందర్బంగా మంగళవారం ముఖ్య అతిధిగా హాజరైన పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అమ్మవారికి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించడంజరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్,తొర్రూర్ బ్లాక్ అధ్యక్షుడు హమ్యా నాయక్ ,సీనియర్ నాయకులు దుంపల శ్యామ్,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రంగు మురళి గౌడ్,బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనువాస్ పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ పస్నీరు వేణు,సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్,గద్దల ఉప్పలయ్య,దుంపల ఉప్పలయ్య,జాటోత్ వెంకన్న బానోత్ వెంకన్న,ఎండీ.ముక్తర్ పాషా,బానోత్ వెంకన్న, మదన్మోహన్ రెడ్డి,వేముల వెంకన్న,రాజు యాదవ్ శ్రీనివాస్,మరియు నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలి తెల్లం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



మే 13న జరగనున్న మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల్లో భద్రాద్రి నియోజకవర్గం నుంచి బలరాంకు భారీ మెజార్టీ ఇద్దామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య పిలుపునిచ్చారు. వాజేడు మండల కేంద్రం లో మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నామని,దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీస్తోందని, ఇక మోడీ ఇంటికి పోవడం ఖాయమని ఆయన అన్నారు.బలరాం నాయక్ ను గెలిపించుకోవడానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు..తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ఆరు గ్యారెంటీలను ప్రజలు ఎంతో హర్షిస్తున్నారని భద్రాచలం శాసనసభ్యులు. తెల్లం వెంకట్రావు అన్నారు.ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని వీరయ్య పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత స్థానిక ఎన్నికలు కూడా జరగబోతున్నాయని కష్టపడే ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్తకు పెద్ద పీట కల్పిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో టిపిసిసి సభ్యులు మరియు నియోజకవర్గ కోఆర్డినేటర్ నలుపు దుర్గాప్రసాద్, కోఆర్డినేటర్ నున్న రామకృష్ణ. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎసి సెల్ అధ్యక్షులు చింతిర్యాల రవికుమార్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రసూల్ ,యశోద రాంబాబు , రౌతు నరసింహారావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డెనర్జన్ పూణేమ్ రాంబాబు మురహరి సర్వస్వరరావు కాంగ్రెస్ నాయకులు వాసిరెడ్డి సాంబశివరావు, కోళ్లపూడి వరుణ్ గారు, శేషు, తోటమళ్ళ సుధాకర్, బసవరాజు.కాపుల శ్రీను,మైనారిటీ సెల్ అలీమ్. తదితరులు పాల్గొన్నారు

## అత్యుత్తమ ఫలితాలను సాధించిన గురుదేవ్ విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గురుదేవ్ విద్యాలయం2023 %-% 2024 - 10వ తరగతి పరీక్ష ఫలితాలలో గురుదేవ్ విద్యాలయం ప్రభంజనం

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో గురుదేవ్ విద్యాలయం 100% ఫలితాలతో పాటుగా 10 - జిపిఏ తో మండలం టాపర్ గా నిలిచి విజయదుంధిభిమ్రోగించింది.

**ఈ ఫలితాలలో గరికపాటి . మహేశ్వరి .1010.జిపిఏ**

సి.హెచ్. జ్ఞాన సాయి తేజ - 9.8 / 10 బి.జాహ్నవి 9.7 / 10 జి పి ఏ సాధించి మండల స్థాయిలో చక్కని ప్రతిభను కనబరిచినారు. పరీక్షకు హాజరైన మొత్తం 40 మంది విద్యార్థులలో 10 జిపిఏ సాధించిన వారు %-% 01.9 జిపిఏ పైన సాధించిన వారు 08.8 జి పి ఏ పైన సాధించిన వారు %- 20

% 7. జిపిఏ పైన సాధించిన వారు %- 08

% 6 జి పి ఏ పైన సాధించిన వారు %-% 03 ఇంత చక్కని ప్రతిభను కనబరిచిన విద్యార్ధిని ,విద్యార్థులను మరియు ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ అధికారి ఝుంకి లాల్ , పాఠశాల ప్రధానాచార్యులు హెచ్.జి.వి.ప్రసాద్. మరియు అకాడెమిక్ కో ఒర్డినటర్ లు ఎమ్.వి. సుబ్రహ్మణ్యం మరియు జి. శ్రీనివాస్. అభినందించారు.

### జిల్లా పోలీస్ కార్యాలయంలో

## ఇండియన్ మెడికల్ అసోసియన్ సహకారంతో వాటర్ కూలర్

ప్రజా గొంతుక/ మహబూబాబాద్ /ఏప్రిల్/ 30



మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి సౌజన్యం జిల్లా పోలీస్ కార్యాలయంలో సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన వొల్తాస్ వాటర్ కూలర్ ను %వ(40శ్రీఉవతీం%) ఈరోజు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ %ఖూా% గారు ప్రారంభించడం జరిగింది.

ఎండాకాలం పోలీస్ సిబ్బంది చల్లని నీరు త్రాగలనీ ఉదేశ్యం తో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి సహాయ సహకారాలతో ఆర్.ఐ (వెల్ఫేర్ )సాంబాశివరావు గారి చొరవతో త్రాగు నీటి వొల్తాస్ వాటర్ కూలర్ ను జిల్లా పోలీస్ కార్యాలయంలో సిబ్బంది కోసం ఏర్పాటు చేయడం జరిగిది. జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ %ఖూా% గారు, అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య,మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా. బి. నెహ్రు నాయక్, డా.ఎస్. సురేష్ సెక్రటరీ, డా.చంద్రశేఖర్,డా.రూప్ లాల్, డా. ప్రమోద్ రెడ్డి,డా. వైదేహి (ట్రెసరర్) గార్ల చేతుల మీదిగ ప్రారంభించం జరిగింది.

ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ జోగుల చన్నయ్య, ఏ.ఆర్ డిఎస్పీ విజయ ప్రతాప్,,ఆర్.ఐలు సాంబ శివరావు, ఆర్.ఐ సోమల్లు, ఆర్. ఐ అనిల్, ఆర్. ఐ భాస్కర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల ఖర్చును తప్పక నమోదు చేయాలి

**- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్, ఎప్రిల్.30(ప్రజా గొంతుక )



పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చును తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రచిత్ రాజ్, , వ్యయ పరిశీలకులు ఉమాకాంత దృపాటీ,రాం కుమార్ గోపాల్, పోలీస్ అబ్జర్వర్ చరణ్ జిత్ సింగ్ సమక్షంలో ఎన్నికల బరిలో నిలిచిన అభ్యరులు, వారి ప్రతినిధులకు ఎన్నికల వ్యయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అబ్జర్వర్లు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలని, ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి,కేంద్ర బలగాలతో చెక్ పోస్టుల వద్ద నిరంతరం 24ఐ7 పటిష్ట బందోబస్తు నిర్వహిస్తుంటారని, సర్టిఫికేషన్ అనుమతులను నిర్ధారిత సమయంలో పొందాలని, తప్పకుండా ఎన్నికలకు సంబంధించిన ప్రతీ ఖర్చు ను రిజిస్టర్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు సహాయ రిటర్నింగ్ అధికారులు లెనిన్ వత్సల్ టొప్పో,ఎం.డేవిడ్,మహబూబాబాద్ ఆర్డీఓ ఎల్.అలివేలు, తహసీల్దార్ భగవాన్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభంజనం సృష్టించిన ఎస్ఆర్ డిజి విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో ఎస్సార్ డీజీ కొత్తగూడెం విద్యార్థులు అత్యుత్తమ జిపిఏతో ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఎస్ ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎ. వరదారెడ్డి పాల్గొని విద్యార్థులను అభినందించారు. అంకితభావం కృషి, పట్టుదలతో, అత్యుత్తమ ఫలితాలు సాధించగలిగామని మట్టిలో మాణిక్యాల ను వెలికితీయుటలో ఎస్ ఆర్ ఎప్పుడు ముందుంటుందని ప్రకటించారు. 10 జిపిఏ 5 గురు,9.8 జిపిఏ 12,9.7 జిపిఏ 12, 9.5 జిపిఏ 7, 9 జిపిఏ పైన 66 మంది సాధించారని తెలుపుటకు సంతోషిస్తున్నామన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో ఎడ్యుకేషనల్ అకాడమీ డైరెక్టర్స్ మధుకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, సీఈవో సురేందర్ రెడ్డి, సి జడ్ ఐ మనోజ్ చౌదరి డీజీఎం జి. లక్ష్మణరావు జోనల్ ఇంచార్జ్ సతీష్, ప్రిన్సిపల్ తిరుమలరెడ్డి, ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర బృందం తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తి రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుంది





మంచిర్యాల వైశ్య భవన్లో నిర్వహించిన సభలో
ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్ రావు వివేక్

ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల పట్టణం వైశ్య భవన్ లో మంగళవారం నిర్వహించిన హాజీపూర్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తి దారుల సంఘం మంచిర్యాల జిల్లా కిషన్ మేళ సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిర్ల శ్రీధర్ బాబు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్.పాల్గొని మాట్లాడుతూ.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సేంద్రీయ వ్యవసాయంను ప్రోత్సహించేందుకు ప్రణాళిక రచిస్తున్నారని పరిశ్రమ ల సేంద్ర, సేంద్రీయ వ్యవసాయం కు చేయూత ఇవ్వడం వల్ల రైతులకు పెట్టుబడి, ప్రజలకు ఎరువు రహిత ఆహార ఉత్పత్తులు అంది ఆరోగ్యంకు రక్షణ ఇస్తుందని చెప్పారు. ఇప్పటికే ముఖ్యమంత్రి ఆర్గానిక్ వ్యవసాయం ఎలా చేయాలని ప్రభుత్వ సహకారం ఎలా అందించాలనే కోణంపై మంత్రులు, అధికారులతో సమాలోచన చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి తో సేంద్రీయ వ్యవసాయ రైతులతో సమావేశం ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తానని తెలిపారు.



ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కోరిక మేరకు మంచిర్యాల లో ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తానని భరోసా ఇచ్చారు. మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి, చెన్నూర్, మంచిర్యాల నియోజకవర్గాల్లో పండ్లు, కూరగాయలు పండించే రైతులు, చేపలు, పాడి, రైతులకు అందుబాటులో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన పిదప భూసేకరణ చేయాలని అధికారులను పురమాయిస్తామని అన్నారు. మంచిర్యాల లో చేనేత దారులకు సౌకర్యం గా ఇండస్ట్రీ పార్క్ ఏర్పాటు చేస్తానని ప్రేమ్ సాగర్ రావు కు హామీ ఇచ్చారు.

**అనంతరం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ,**

మంచిర్యాల లో ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రం, ఇండస్ట్రీ పార్క్ ఏర్పాటు చేయాలనే వినతికి సానుకూలంగా స్పందించిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం శ్రామిస్తుందన్నారు. రైతులు మూడు దశల్లో పంట మార్పిడి పంటలు వేయాలని సూచించారు. మొదటి దశలో వరి, రెండవ దశలో పప్పు దినుసులు, మూడవ పంటగా కూరగాయలు పండించాలని కోరారు. పంట మార్పిడి విధానం వల్లనే రైతులకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి కూరగాయలు దిగుమతి చేసుకునే విధానము కు రైతులు స్వస్తి పలకాలని సూచించారు. ఇక్కడ వనరులు, ఉత్పత్తులు, ఆదాయం ఇక్కడి వారే అనుభవించాలని ఆకాక్షించారు. ఆర్గానికి ఆహార ఉత్పత్తులు స్వీకరించడం వలన అనారోగ్య సమస్యలు తలెత్తవని అన్నారు. విద్యాధికులు వ్యవసాయ రంగం వైపు మక్కువ చూపాలని ఎమ్మెల్యే వివేక్ పిలుపునిచ్చారు. ఆర్గానిక్ వ్యవసాయ రైతులకు ప్రభుత్వం ప్రోత్సహం అందించాలని గొనె శ్యామ్ సుందర్ రావ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినారు ఈ కార్యక్రమంలో రైతులు మంచిర్యాల మున్సిపాల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉపాధి హామీ రూపాలు 400 పెంచుతాం

## -గడ్డం వంశీకృష్ణ ను.ఎంపీ గా భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

## ఎన్నికల ప్రచారంలో.బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

ప్రజా గొంతుక న్యూస్.

మంచిర్యాల జిల్లా మంగళవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఎన్నికల ప్రచారంలో ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ తో కలిసి.వేమనపల్లి మండలం.నీల్వాయి, గొర్లపెల్లి కొత్త కాలనీ, వేమనపల్లి, గ్రామాలలో ఉపాధి హామీ కూలీలకు గ్రామ ప్రజలకు పెద్దపెల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ని గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉన్న కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలను మోసం చేశాయని విమర్శించారు . కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400 రూ. పెంచుతుందని అన్నారు అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారు. గడ్డం వంశీకృష్ణ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఇందిరమ్మ రాజ్యం రావాలంటే హస్తం గుర్తుకు ఓటు వెయ్యాలని అభ్యర్థించారు. నేను మినిస్టర్ గా ఉన్నప్పుడు ఉపాధి హామీ పథకం అప్పుడు ఉన్న కేంద్ర ప్రభుత్వంతో చర్చించి ఉపాధి హామీ పథకం పెట్టడం జరిగింది. అని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు గ్రామస్తులు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.





# బిజెపి ఇంటింటికి ప్రచార కార్యక్రమం





**-భారతీయ జనతా పార్టీ మండల శాఖ**

వలిగొండ ఏప్రిల్ 30 ప్రజా గొంతుక. ప్రతినిధి

వలిగొండ మండలంలోని బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం.ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా లోతుకుంట గ్రామంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమం. నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కస్తూరి మాధురి హాజరైనారు ఈ సందర్భంగా ఇంటింటి తిరుగుతూ బిజెపికి ఓటు వేయాలని బూర నరసయ్య గౌడ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు అదేవిధంగా గ్రామంలో నడుస్తున్న ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి వారిని కలవడం జరిగింది బూర నర్సయ్య గౌడ్ ని గెలిపించాలని వారిని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోల్ల సుదర్శన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిఎన్ రెడ్డి , పార్లమెంటు కన్వీనర్ బందారపు లింగస్వామి జిల్లా సెక్రెటరీ కొప్పుల యాదిరెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ,జిల్లా కార్య వర్గ సభ్యులు పాక పుల్లయ్య బచ్చు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు మారోజు అనిల్ కుమార్ లోడి లింగస్వామి,మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు లక్కాకుల మాధవి, రంగా రేఖ, మహిళా మోర్చ కార్యదర్శి మందుల లక్ష్మి , బూరుగు లాస్య, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు కందుల తానిస గౌడ్ , మండల ఉపాధ్యక్షులు దోగిపర్తి సంతోష్, దయ్యాల వెంకటేష్,మండల కోశాధికారి అప్పిషెట్టి సంతోష్ , మండల కార్యదర్శులు మైసూర్లో మచ్చగిరి మండల నాగరాజు,%దీజీవీ% జిల్లా నాయకులు రేగురి అమరేందర్ , ఓబీసీ మోర్చా మండల అద్యక్షులు వెలిమినేటి వెంకటేశం,%దీజీవీ% మండల అధ్యక్షులు మందాడి రంజిత్ రెడ్డి,దంతురి అరుణ్,మహేష్, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# జిఎం పర్సనల్ పిల్లి శామ్యూల్ సుధాకర్

ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి) ఏప్రిల్ 30/

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సింగరేణి కాలరీస్ కొత్తగూడెం సింగరేణి జిఎం పర్సనల్ వెల్ఫేర్ (ఆర్ సి) గా విధులు నిర్వహిస్తున్న కే బసవయ్య 2024 ఏప్రిల్ 30 మంగళవారం పదవి పొందున్నారు వీరి స్థానంలో ప్రస్తుతం సింగరేణి సూపర్ బజార్ ఎండిగా బాధ్యతలు నిర్వహిస్తున్న పిల్లి సామ్యూల్ సుధాకర్ ను జిఎం పర్సనల్ గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సింగరేణి యాజమాన్యం.



## కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ నాయకులు.



ప్రజా గొంతుక/ కేసముద్రం/ ఏప్రిల్/ 30

కేసముద్రం మండలం మహమూద్ పట్నం గ్రామపంచాయతీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్, రాజేంద్ర చారి, మాజీ ఉప సర్పంచ్ ఎలిజాల యాకన్న, బిఆర్ఎస్ నాయకులు పెరుమాండ్ల హనుమంతరావు, వర్ధమాన కిరణ్, భోగ శంకర్, బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు మిట్టగడుపుల యాకూబ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి గారు, ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్

ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు దస్రు నాయక్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు....

## వంద శాతం ఉత్తీర్ణత సాధించిన గురుకుల పాఠశాల








ప్రజా గొంతుక ఏప్రిల్ 30 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

పదవ తరగతి పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన ములకలపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల.సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల నందు పదవ తరగతి లో 2023 – 24 విద్య సంవత్సరమునకు గాను 79 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 79 మంది విద్యార్థులు ఉత్తీర్ణత అయి వంద శాతం ఉత్తీర్ణతను సాధించడం జరిగిందని,సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సునీత తెలియజేయడం జరిగింది.ములకలపల్లి మండలం నందు అత్యధిక మార్కులు ఫలితాలలో మరియు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు సిహెచ్ గౌతమి 9.3, కె ఎస్విత 9.3 మరియు ఏ2 లో ఇద్దరు.బి1 లో 13 ,బి2 లో 37,సి1 లో 25,సి2 లో ఇద్దరు విద్యార్థులు సాధించడం జరిగిందని.వంద శాతం ఉత్తీర్ణతతో పాటు మండలంలో తెలంగాణ సాంఘిక సమస్య గురుకుల బాలికల పాఠశాల మండలంలోని మొదటి స్థానంలో నిలిచినందుకు ప్రిన్సిపల్ సునీత ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.పాఠశాలలో వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించటంతో ప్రిన్సిపల్ సునీత పాఠశాల సిబ్బంది హర్ష వ్యక్తం చేయడం జరిగింది.

## అడ్డగోలు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్





మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ మంగళవారం మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పెద్దపల్లి ఎంపీ టిఆర్ఎస్ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ ని గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తూ అమరవాది గ్రామ ఐదవ వార్డు మహిళలు, నాయకులు కార్యకర్తలతో సమావేశం లో మాట్లాడుతూ.అడ్డగోలు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని గ్రామ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని. కాంగ్రెస్ సర్కార్ వచ్చినప్పటి నుంచి విద్యుత్ కోతలు, తాగునీటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి పెద్దపల్లి ఎంపీగా కొప్పుల ఈశ్వర్ ని భారీ మెజారిటీతో గెలిపించి హామీలతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టౌన్ ఇన్చార్జి గాండ్ల సమ్మయ్య వార్డు కౌన్సిలర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామకృష్ణాపూర్ ఆర్కే 6 ఏరియా వర్క్ షాప్.ల.లో ప్రచారం నిర్వహించిన కొప్పుల ఈశ్వర్.



ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల జిల్లా మంగళవారం పెద్దపెల్లి టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో సింగరేణి డివిజన్, రామకృష్ణాపూర్ ఆర్కే సిక్స్.ఏరియా వర్క్ షాప్, స్టోర్ లో మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు తో కలిసి.ఎన్నికల ప్రచారం నిర్వహించి కారు గుర్తుకి ఓటేయాలని పేర్కొన్నారు అనంతరం మాట్లాడుతూ 25 ఏళ్లు సింగరేణి సంస్థలో పని చేసినా ను కార్మికుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసి జైలుకు కూడా పోయి వచ్చినాను కాకా కుటుంబీకులకి సింగరేణి గురించి ఏమీ తెలియని వివేక్ లేనిపోని మాటలతో అసత్య ప్రచారాలు చేస్తున్నారని సింగరేణి గురించి అతనికి గాని అతని కుమారుడు గడ్డం వంశీకృష్ణ కి గాని ఏమి తెలియదని కార్మికుల హక్కుల కోసం పోరాడిన నేను ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని మీరందరూ నన్ను ఆశీర్వదించాలని

రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి సింగరేణిలో సుమారు 20 వేల డిపెండెంట్ ఉద్యోగాలతో పాటు, కార్మికులకు అనేక సంక్షేమ పథకాలు అందించిన కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని కొప్పుల ఈశ్వర్ కార్మికులకు కోరినాడు ఈ కార్యక్రమంలో యువ నాయకులు విద్యుత్ రావు నాయకులు కార్యకర్తలు కార్మికులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ బాట పట్టిన ఎన్నికల ప్రచారం

**ఉపాధి హామీ పని ప్రదేశాల్లో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం**

ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఏప్రిల్ 30

అధికారం కోసం ఎన్ని అబద్దాల హామీలైన ప్రకటించేందుకు కాంగ్రెస్సోళ్లు సిద్దంగా ఉంటారని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట
మధూకర్ అన్నారు.

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బాగంగా బీఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా మంగళవారం రామగిరి మండలం రామయ్యపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశాల్లో ఆయన పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వస్తేనే కాంగ్రెస్సోళ్లకు పథకాలు గుర్తుకు వస్తాయని, ఎన్నికల తర్వాత పథకాల అమలుకు వాయిదాలు వేయడం అలవాటుగా మారిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల నుంచి మొదలు నేటి పార్లమెంట్ ఎన్నికల వరకు ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ఓట్లు దండుకోవాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని, నాడు పథకాల పేరుతో అగం చేసినోళ్లే మళ్లా ఆగం చేసేందుకు వస్తున్నారని,అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాలు అమలు చేస్తామని డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తే డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఆ రుణమాఫీని పార్లమెంట్ ఎన్నికల్లో వాడుకుంటూ అగస్టు 15కి వాయిదా వేశాడని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వం అందించిన పథకాలనే కొనసాగిస్తున్నారని అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని కోరుకుందని, ఏనాడు ప్రజలకు పథకాల ఆశ చూపలేదని, ప్రజల అవసరాలను గుర్తించి పథకాలకు రూపకల్పన చేసిన చరిత్ర గత ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌దేనని ఆయన అన్నారు. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీని నమ్మి ప్రజలు మోసపోయారని, నీళ్లు,కరెంటు లేక ఆగమయ్యారని ఆయన గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మోసపూరిత మాటలు, అమలుకు సాధ్యం కాని పథకాలను నమ్మి ఓటు వేస్తే ఆగమైపోక తప్పదన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం పరితపించే పెద్దపల్లి పార్లమెంట్



అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను ఆశీర్వదించాలని, గతంలో మంత్రిగా ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు చేశారని, పేద వర్గాలకు అండగా నిలచే నాయకుడు కొప్పుల ఈశ్వర్ అని ఆయన అన్నారు. ప్రజలు గొప్పగా ఆలోచన చేసి మంచి నిర్ణయం తీసుకోవాలని, బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను బారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఉస్మానియా యూనివర్సిటీలో విద్యుత్ కోత అవాస్తవం

**కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్**

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



ఉస్మానియా యూనివర్సిటీలో విద్యుత్తు, తాగునీటి కొరత ఉందంటూ చీఫ్ వార్డెన్ తప్పుడు ప్రకటన చేశారని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ తెలిపారు.ఉస్మానియా యూనివర్సిటీలో విద్యుత్తు, తాగునీటి కొరత అంటూ కొంతమంది ప్రకటనలు ఇవ్వడం, సోషల్ మీడియాలో వైరల్ చేయడంతో తామ ప్రభుత్వం విచారణకు ఆదేశించినట్టు తెలిపారు. వెను వెంటనే విచారణ చేసిన అధికారులు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని ప్రాథమిక నివేదికలో స్పష్టం చేశారని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ వివరించారు. తాగునీరు, విద్యుత్తు కొరత మూలంగా మే ఒకటి నుంచి, 31 మే వరకు ఉస్మానియా యూనివర్సిటీ హాస్టళ్లు, మెస్‌లు మూసి వేస్తున్నట్టు చీఫ్ వార్డెన్ ఒక ప్రకటన చేశారని, దీంతో విద్యార్థుల్లో ఆందోళన మొదలైనట్టు గమనించి తమ ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు చేపట్టామని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లోని 33/11 కెవి సబ్ స్టేషన్ నుంచి రెండు ప్రత్యేక 11కెవి ఫీడర్ల ద్వారా నిరంతరం యూనివర్సిటీ మొత్తానికి విద్యుత్ సరఫరా జరిగిందన్న విషయం మీటర్ రీడింగ్‌ల ద్వారా స్పష్టమైనట్టు అధికారులు వారి నివేదికలో పేర్కొన్నట్టు తెలిపారు. వాస్తవాలు ధృవీకరించుకోకుండా తప్పుడు ప్రకటన చేసిన చీఫ్ వార్డెన్‌కు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ద్వారా షోకాస్ నోటీసు జారీ చేసినట్టు తెలిపారు. యూనివర్సిటీలో చదువుకునే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తామ ప్రభుత్వం చూస్తుందని స్పష్టం చేశారు. విద్యుత్తు, తాగునీటి సదుపాయాలను వెనువెంటనే పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించామన్నారు. యూనివర్సిటీ విద్యార్థులు ఏమాత్రం ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, నిశ్చింతగా యూనివర్సిటీలో ఉండి స్వేచ్ఛగా చదువుకోవచ్చని చెప్పారు. ఖాళీ చేయాల్సిన అవసరం విద్యార్థులకు ఏమాత్రం లేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అలవాటు మాదిరిగానే ఈ ఏడాది కూడా అధికారులు ప్రకటన చేసినట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. గత ఏడాది జారీ చేసిన ప్రకటన తమ వద్ద ఉందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు, నిరుద్యోగులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ తెలిపారు.

## ఆల్ ఇండియా సివిల్స్ లో 173వ ర్యాంకు సాధించిన పెంకీసు ధీరజ్ రెడ్డి ని సన్మానించిన. బిబుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి/ షేక్ షాకీర్ /నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి సాగర్ మండలం,అల్వాల గ్రామ వాస్తవ్యులు అయినటువంటి పెంకీసు సత్యనారాయణ రెడ్డి- హేమలత కుమారుడు పెంకీసు ధీరజ్ రెడ్డి సివిల్స్ లో ఆల్ ఇండియా 173 వ ర్యాంక్ సాధించిన సందర్భంగా హైదరాబాద్ లో సన్మాన సభలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, మాజీ యంపిపి మాజీ తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి,అల్వాల గ్రామ మాజీ సర్పంచ్ పెంకిసు పాపిరెడ్డి, కలసాని చంద్ర శేఖర్ యాదవ్,నెమలి శ్రీధర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నల్ల సైదులు,జయంత్ రెడ్డి, అబ్దుల్ కరీం, నెమలి శ్రీధర్ రెడ్డి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు...

## బిజెపితోనే అభివృద్ధి సాధ్యం



**బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మచ్చ వివాకర్ రెడ్డి**

భువనగిరి ఏప్రిల్ 30 ప్రజా గొంతుక ప్రతినిధి.

దేశం మరింత అభివృద్ధి చెందాలంటే బిజెపితోనే సాధ్యమవుతుందని బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మచ్చ వివాకర్ రెడ్డి అన్నారు.భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను గెలిపించాలని కోరుతూ గుండాల మండలం వంగాల గ్రామం 272 వ బూతులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మచ్చ వివాకర్ రెడ్డి మాట్లాడుతూ... వారసత్వ రాజకీయాలు అవినీతి పాల్పడే పార్టీలు ప్రజల అభివృద్ధి చేయలేవని, ప్రజలకు తెలియజేప్పుతూ మోదీ సారథ్యంలో బీజేపీ ప్రభుత్వం మాత్రమే ప్రజలకు సేవ చేస్తుందని తెలిపారు.మూడవసారి నరేంద్ర మోడీని ప్రధానమంత్రిని చేయాలని కోరారు. మరోసారి బిజెపిని గెలిపించి అభివృద్ధిని చేసే అవకాశం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు రాజు సింగారం, గంగాపురం రమేష్, ఇమ్మడి నాగరాజు, ఆవుల సాయితేజ , కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం




**విద్యార్థులను అభినందించిన పాఠశాల ప్రిన్సిపల్ ఆనంద్**

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో షాద్ నగర్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మొత్తం 78 మంది విద్యార్థులలో 15 మందికి 10 జీపీఏ సాధించారు. 9 మంది విద్యార్థులు 9.8 జిపిఏ తోపాటు 100శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆనంద్ మాట్లాడుతూ... పిల్లలు కష్టపడిన విధానాన్ని వారికి తల్లిదండ్రులు అందించిన సహకారాన్ని అభినందించారు. అలాగే ఉపాధ్యాయులు కూడా ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపించి వాళ్ళ ఘన విజయానికి చిహ్నంగా నిలిచారన్నారు. చుట్టుపక్కల పాఠశాలలన్నింటిలో మళ్లీ శ్రీ చైతన్యదె మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఇలాంటి ఘనవిజయాలను ముందు ముందు కూడా ఎన్నో సాధించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మల్లెంపాటి శ్రీధర్, చైర్మన్ మల్లెంపాటి శ్రీవిద్య, ఏజీఎం భాస్కర్ రెడ్డి, ప్రిన్సిపల్ ఆనంద్, డీన్ తిరుమలరెడ్డి, సి బ్యాచ్ ఇంచార్జ్ వీరేందర్, టెన్త్ ఇంచార్జ్ నాగరాణి, మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులందరినీ ప్రశంసించారు.

## యాదాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతుల ఆందోళన

**మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయకపోవడంపై ఆందోళన**

ఫిబ్రవరి ఏప్రిల్ 30 ప్రజా గొంతుక ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మంగళవారం రైతులు ఆందోళన చేపట్టారు వలిగొండ మండలం సంగం గోకారం వర్క్నా పెల్లి గ్రామంలో. రైతులు పండించిన పంటను కొనుగోలు చేయడానికి మిల్లర్లు నిరాకరించడంతో దిక్కుతోచని స్థితిలో రైతులు భువన కలెక్టర్ కార్యాలయం చేరుకొని ఆందోళన చేపట్టారు ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు చేసే విధంగా మిల్లర్లకు ఆదేశాలు జారీ చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కిసరి రాంరెడ్డి .కాసుల కృష్ణ. .వరికుప్పల మల్లేశం. .కీసరి మల్లారెడ్డి. బద్దం యాదిరెడ్డి .భాత రాజు బాల్ నరసింహ..తాడూరి యాదగిరి .మీసాల శేఖర్ .గంధ మల్ల ముత్యాలు. తదితరులు పాల్గొన్నారు.

## మే 4న మంచిర్యాలలో.కేసీఆర్ ఎన్నికల ప్రచారం



## పార్టీ శ్రేణులతో చర్చించిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

ప్రజా గొంతుక న్యూస్

రామకృష్ణాపూర్ పట్టణంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పార్టీ నాయకులతో సమావేశమై ఈనెల 4న మంచిర్యాల జిల్లాలో టిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు కొప్పుల ఈశ్వర్ మద్దతుగా రోడ్ షో నిర్వహించనున్నారని . సభకి భారీ ఎత్తున జన సమీకరణ చేయాలని పార్టీ శ్రేణులకి సూచించారు.పట్టణంలో కొనసాగుతున్న ఎన్నికల ప్రచార సరళి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పర్యటనకు సంబంధించిన వివరాలను నాయకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రెసిడెంట్ సుదర్శన్ గౌడ్ ఇన్చార్జి గాండ్ల సమ్మయ్య సీనియర్ నాయకులు డాక్టర్ రాజా రమేష్ కౌన్సిలర్.జాడి శ్రీనివాస్ రామిడి కుమార్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు.తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న
# అరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరిక

**మహబూబ్ నగర్ ఎంపిగా చల్ల వంశీచంద్ రెడ్డి గెలుపు కోసం కృషి చెయ్యాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచన..**
**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి**

ఎలికట్ట గ్రామం నుంచి బిజెపి పార్టీ నుండి దాదాపు 30 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక పార్టీలో చేరిన వారికి కండువా కాపీ పార్టీలోకి ఆహ్వానించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

మరియు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి. పార్టీలో చేరిన వారిలో సింగిల్ విండో డైరెక్టర్ చౌడాపురం మల్లయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చౌడపురం భీమయ్య, అంబటి ఆంజనేయులు, సీమ కుమార్, నీరటి నారాయణ, కావలి శాంతయ్య, నీరటి జగదీష్, నీరటి చెన్నయ్య, సీమ యాదయ్య, సీమ రాజు, అంబటి నర్సింలు, మంకాల రమేష్, అంబటి శివ, కావలి మల్లేష్, ఎండి అసీం, చౌడపురం శ్రీశైలం, చౌడపురం బలరాం, కావలి యాదయ్య, బియ్యని యాదయ్య,

ఈ కార్యక్రమంలో నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, ఫరూక్నగర్ మండల అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి,కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు బద్దుల మల్లయ్య, బుడ్డా నర్సింలు,శరవలింగం, మాజీ ఎంపిటిసి శివ, శ్యాం కుమార్, ఎం యాదయ్య,



తదితరులు ఉన్నారు.

# దేశరక్షణ బీజేపీ తోనే సాధ్యం

**బీజేపీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు భూపాల చారి వెల్లడి**
**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:**

ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపే దమ్ము ధైర్యం ఉన్న ఏకైక వక్తి నరేంద్రమోదీ ఏ అని దేశరక్షణ కేవలం బీజేపీ తోనే సాధ్యమని బీజేపీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాల చారి లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు మనోహర్ రెడ్డి,చేనేత సెల్ రాష్ట్ర నాయకులు సుధాకర్ రావ్,జిల్లా నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి,అనిల్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మహబూబ్ నగర్ బీజేపీ అభ్యర్థి అరుణమ్మను గెలిపించాలని కోరుతూ వీరన్నపేట, చౌదరిగూడెం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... నీతివంతమైన పరిపాలన నరేంద్రమోదీ తోనే సాధ్యమని,గత 10 సంవత్సరాల బిజెపి పాలనలో ఒక్క అవినీతి కుంభకోణాలు జరగకుండా అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించిన ఘనత బీజేపీకె దక్కిందని అన్నారు.

రైతులకు కిసాన్ సమ్మాన్ నిధులు,ఎరువుల పైన సబ్సిడీ, కూలీలకు ఉపాధిహామీ పతకం, వువకులకు నైపుణ్యంతో పాటు ఉపాధి కల్పన, ముద్ర రుణాలు, ఇంటింటికి మరుగుదొడ్లు, కరోనా కష్ట కాలంలో ఉచితంగా 3టీకాలు ఉచితంగా రేషన్ బియ్యం సరఫరా,సబ్ కే సాత్



సబ్ కే వికాస్ నినాదంతో పతకాలు అంత్యోదయ లక్ష్యంగా నెరవేర్చిన మోదీని మళ్లీ మూడవసారి సంపూర్ణ మెజారిటీతో కమలంపువ్వు గుర్తుపైన ఓటు వేసి గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నరేందర్,మహేష్,శివ,నరేష్,సత్యం, నవీన్,మహేందర్, చందు, మల్లేష్,రాజు,రాము,రామ్ లక్ష్మణ్, రఘు,తదితరులు పాల్గొన్నారు.

# మే డే సంద్భంగా వాడ వాడలా ఎర్రజెండాలు ఎగురవేయండి

**ఏఐటీయూసీ కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్**
**ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ వార్డు కార్యాలయం వద్ద మంగళవారం 138వ ప్రపంచ కార్మికుల దినోత్సవం సంబంధించిన వాల్ పోస్టర్ ను ఏఐటియుసీ నిజాంపేట్ అధ్యక్షులు ఆశి యాదయ్య అధ్వర్యంలో విడదల చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1886 లోపని భద్రత పనిగంటలు తగ్గింపు కొరకై పోరాటాలు చేసి అసువులు బాసిన చికాగో అమరవీరుల ఆశయ సాధన కొరకై పోరాడాలనిపిలుపు ఇచ్చారు.కార్మిక చట్టాలు కార్మిక హక్కులు హరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలు తిప్పికొట్టాలని విజ్ఞప్తి చేశారు. కనీస వేతనాలు పని భద్రత, ఇఎస్ఐ, పీఫ్,కార్మికులకు సమగ్ర చట్టం, మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులకు 24 వెయ్యిలా జీతం ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి నాయకులు దుర్గయ్య, జీతయ్య, కృష్ణ, బ్యాగ్యమ్మ, నర్సమ్మ, అమృత, యాదమ్మ,



సత్యమ్మ, శంకర్, వెంకన్న, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా బిజెపి ప్రచారం.

**అరుణమ్మ గెలుపును ఎవ్వరూ ఆపలేరు**
**ఆమె గెలుపును ఆపడం ఎవరితరం కాదు**
**బీజేపీ గిరిజన మోర్చా రంగా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ నాయక్ వెల్లడి.**

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

బాపన్ గుట్ట తండా మరియు ముండన్ రాయి తండా మరియు పుల్చర్లగుంట, కర్ణ కుంట ,షామాల బండ తాండలలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో తండా కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం గ్రామాల్లో చిట్టచివరి ఇంటికి కూడా అందే విదంగా అనేక సంక్షేమ పథకాలను నేరుగా ఎలాంటి పైరవీలకు తావీయకుండా లబ్ధిదారులకు చేరేవిదంగా రూపొందించడం గర్వకారణం అని ఒక గిరిజన మహిళను రాష్ట్ర పత్తి చేసి లంబాడిలా జాతిని గర్వించదగ్గ చేసినారు అదే విధంగా సమ్మక్క సారలక్క పేరు మీద గిరిజన యూనివర్సిటీ ని మనకు అందించారు. మరియు విదేశాల్లో భారత ఖ్యాతిని పెంపొందించి మన దేశాన్ని విశ్వగురువుగా నిలుపుటకు మోడీ కృషి అభినందనీయమని అన్నారు.ప్రతిఒక్కరూ కమలంపువ్వు గుర్తుకు ఓటు వేసి



అరుణమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ షాద్ నగర్ నగర్ అసంబ్లీ ఇంచార్జి లాస్కర్ నాయక్ పార్లమెంట్ కో ఇంచార్జి మోహన్సింగ్,గణేష్ ,కిషన్ ,రాజు ,లింగం ,సురేష్,వెంకటేష్, నరేష్,గోపాల్,రవి నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి పాశం గోపాల్ రెడ్డి ...

**ప్రజా గొంతుకన్యూస్ గుర్రంపోడు...**

నల్గొండ పార్లమెంటు ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి అన్నారు మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు నల్లగొండ పార్లమెంటు పరిధిలోని అన్ని మండలాల కంటే గుర్రంపోడు మండలం నుండి అత్యధిక మెజార్టీ ఇస్తామని తెలిపారు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ 17 రోజులపాటు రాష్ట్రమంతటా బస్సు యాత్ర చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి మోసపూరిత హామీలను ప్రజలకు వివరించడం ద్వారా ప్రజలందరూ ఈసారి టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో 8 నుండి 12 సీట్లు గెలుస్తామని భీమా వ్యక్తం చేశారు నల్లగొండ పార్లమెంట్ స్థానాన్ని రెండు లక్షల మెజార్టీతో గెలుపొందుతామని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాజేష్ రెడ్డి నాగార్జున చారి వేముల యాదయ్య సైదిరెడ్డి నాగిరెడ్డి లక్ష్మారెడ్డి వెంకట్రెడ్డి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## అత్యుత్తమ ఫలితాలు సాదించిన వంగర గురుకుల పాఠశాల విద్యార్థులు

**ప్రజాగొంతుక న్యూస్ // భీమాదేవరపల్లి**



పదవ తరగతి ఫలితాలలో స్థానిక వంగర గ్రామంలోని డా??పి.వి. రంగారావు గురుకుల విద్యార్థులు విజయ దుందుభి మ్రోగించారు. పదవ తరగతి ఫలితాలలో గురుకుల విద్యార్థిని %=%.వర్ష 9.7/10 మరియు 6గురు విద్యార్థినులు 9.5 %ఉూ%సాధించారు. అదేవిధంగా100%ఉత్తీర్ణతతో పాటు72 మందికి గాను27 మంది విద్యార్థులు 9 పైన %ఉూ%,38 మంది విద్యార్థులు 8 పైన %ఉూ% సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ %ూ%.సురేఖ గారు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు పొందినందుకు విద్యార్థినిలకు మరియు తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఫలితాలు సాధించుటలో తమవంతు పాత్రను పోషించిన ఉపాధ్యాయులను,బోధనేతర సిబ్బందిని అభినందించారు

## కాంగ్రెస్ గెలుపు ఎవరు ఆపలేరు



**పాలమూరు గొంతు పార్లమెంట్లో పక్క**
**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**
**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి**

ఎన్నికల ప్రచారంలో భాగంగా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని మోగిలిగిద్ద గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం అని ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోగిలిగిద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ ఫలితాలు సాధించిన శాయంపేట ఎం జే పి గురుకుల పాఠశాల



**ప్రజాగొంతుక న్యూస్ : శాయంపేట 30/04/24**

హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని ఎం జె పి గురుకుల పాఠశాలలో చదువుతున్న 78 మంది విద్యార్థులు మార్చి నెలలో నిర్వహించిన పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరు కాగా మంగళవారం వెలువడిన ఫలితాల్లో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లుగా పాఠశాల ప్రిన్సిపల్ మోతే రాజ్ కుమార్ తెలిపారు.అందులో ముగ్గురు విద్యార్థులు 10/10 జీ పి ఏ సాధించగా 7గురు విద్యార్థులు 9.8 జీ పి ఏ సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

## పదవ తరగతి ఫలితాలలో
# కృష్ణవేణి విద్యార్థుల ప్రభంజనం

ప్రజా గొంతుక ప్రతినిధి /షేక్ షాకీర్/నాగార్జున సాగర్ నియోజక వర్గం/హాలియా నల్లగొండ జిల్లా అనుముల మండలం హాలియా తెలంగాణ ప్రభుత్వం ఎస్ ఎస్ సి-2024. విడుదల చేసిన ఫలితాలలో స్థానిక కృష్ణవేణి హైస్కూల్ చెందిన పి.మనీష 10/10, పి ఖ్యాతిరేఖ 10/10,కే ఐశ్వర్య 10/10 ఎ.అర్జున్ 10/0, ఎం యువ లక్ష్మణ్ 10/10.మొత్తం 5గురు విద్యార్థులు 10/10 సాధించారు.ఈ సంధర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో చైర్మెన్ నిమ్మల లక్ష్మారెడ్డి ఈవో



శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరావు పాల్గొని విద్యార్థులనుజి అభినందించారు.ఈ కార్యక్రమాలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించండి



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

మల్కాజ్ గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకై ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆదేశాల మేరకు మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ 2,3 వ డివిజన్ లో ఇంటింటి ప్రచారంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,కార్పొరేటర్ బాలాజీ నాయక్, పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్క్ వాకర్స్ ఇంటింటి ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవి కాంత్ , చంద్రగిరి సతీష్, సంద్ర వెంకటేష్, ఎన్ఎంసి మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, నాయకులు సాంబశివా రెడ్డి, గోపాల్ కృష్ణ ముదిరాజ్,అజయ్ చౌదరి, స్వామి, దశరథ్, దివాకర్ రెడ్డి, గౌస్, డివిజన్ అధ్యక్షులు యాడిగిరి గౌడ్, ఆవుల ఎల్లయ్య, మురళి యాదవ్, బిక్షపతి, స్టాలిన్ రెడ్డి, ముత్యాలు,బైండ్ల నగేష్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు లలిత రెడ్డి, స్వర్ణ కుమారి, శిల్ప, కృష్ణ మంజరి, సంధ్య రాణి, మేఘన ,స్థానిక నాయకులు కృష్ణ, రవీందర్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, బలరాం అభిషేక్, శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి మహేష్,కేశవ్,సత్య, ఆంజనేయులు,సునీల్ శ్రీనివాస్, అంజిరెడ్డి మహిళలు స్థానిక కాలనీ వాసులు, అభిమానులు, యువకులు మెహబూబ్, ప్రవీణ్, ఉమా శంకర్, సందీప్ మార్నింగ్ వాకర్, అసోసియేషన్ సభ్యులు, స్థానికులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏ నోట విన్న బీజేపీకె మా ఓటు



ఎత్తుకల్వ తాండ గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటింటి ప్రచారం.

మహిళ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకట్ రాంరెడ్డి

జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్

**కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ఎత్తుకల్వ తాండ గ్రామ పంచాయతీ పరిధిలో మహిళ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకట్ రాంరెడ్డి,

జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్ ఇంటింటి ప్రచారం నిర్వహించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ సైనికుడు,దేశ రక్షకుడు, చంద్రుని లాంటి చల్లని మనసు కలిగిన మహారాజు,భారతదేశాన్ని నాశనం చేయాలని చూసే టెర్రరిస్టుల గుండెల్లో నిద్రపోయే సూర్యబింబం లాంటి ఎర్రటి కన్నులు కల భారత ప్రధాని "నరేంద్ర మోడీ"ని 3వ సారి ప్రధానమంత్రిని చేయడం కోసం చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కొండ విశేశ్వర్ రెడ్డి గెలుపు కొరకు ప్రతి ఒక్కర్ని ఆప్యాయత అనురాగాలతో పలకరిస్తూ,ఏ ఓటరును కదిలించిన గత ఓటుతో తప్పు చేశాము,మాకు మేము శిక్షించుకొని ఈ ఓటుతో సరియైన నాయకుని భారత అగ్రస్థానంలో నిలబెడతామని చెబుతున్న ఓటర్ మహనీయుల తోటి మాటామంతి కలుపుతూ, ఉత్సాహంతో, ఆనందంతో, సంతోషంతో అడుగులో అడుగు వేసుకుంటూ, ముందుకు కొనసాగుతున్న,142వ బూత్ లో ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ ప్రచార కార్యక్రమంలో దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ్యం శ్రీనివాస్,పరిగి అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్, మండల కోశాధికారి కాటన్ పల్లి మహిపాల్, కామన్ పల్లి శ్రీను,గిరిజన మోర్చా నాయకులు రాజేందర్ నాయక్,వెంకట్ నాయక్,వినోద్,రంజి,మాజీ వార్డ్ మెంబర్ హేమ్లమ్మ, మాన్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నా ప్రాణం ఉన్నంతవరకు ఓటు వేసిన ప్రతి ఒక్కరినీ మర్చిపోను.ఎమ్మెల్యే తెల్లం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాచలం తనను నమ్మి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రతి ఒక్కరికి, ప్రజల ఆశీస్సులతో భద్రాచలం నియోజకవర్గ ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సాయశక్తుల కృషి చేస్తానని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు.భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి కోసమే పార్టీ మారాను తప్ప ప్రలోభాలకు కాదని, భద్రాచలం చరిత్ర ఒకసారి చూసుకుంటే ఒక పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే భద్రాచలంలో ప్రతిపక్షం ఎమ్మెల్యే ఉండేవారు. అందువలన నియోజవర్గం అభివృద్ధి చెందటం లేదని కారణంతోనే పార్టీ మారానని ఎమ్మెల్యే వెంకట్రావు తెలిపారు. మూడు నెలల్లోనే వెంకటాపురం మండలానికి జూనియర్ కళాశాల మంజూరు చేయడం జరిగిందని, ఎన్నికల అనంతరం చర్ల మండలానికి ఫైర్ స్టేషన్, దుమ్ముగూడెం,చర్ల, వెంకటాపురం, వాజేడు మండలాల్లో మంచినీటి సమస్య, ఇతర సమస్యలు అలాగే పై మండలంలో అసంపూర్తిగా ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు నవీకరణ చేసేందుకు ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి రైతులకు సాగునీటి కష్టాల లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే దుమ్ముగూడెం మండలం లో గుర్రాలబైలు, లచ్చిగూడెం లో 3 కోట్ల రూపాయల నిధులతో చెక్ డ్యాములు పనులు ప్రారంభించడం జరిగిందని చర్ల మండలంలోని పెద్ద మీడిసీలేరు లో కూడా 3:30 కోట్లు లతో చెక్ డాం పనులు ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.భద్రాచలం దేవస్థానం అభివృద్ధి. అయిదు పంచాయతీల విలీనం , ఇప్పటికే భద్రాచలం లో కరకట్ట పనులు జరుగుతున్నాయి. సొంతిల్లు లేని పేదలకు సొంతిల్లు కల సహకారం చేస్తానని అన్నారు. నేను గెలవడం కోసం సహాయ శక్తుల కష్టపడ్డ ప్రతి ఒక్కరిని నేను మర్చిపోలేదు.నా మనసులో సుస్థిర స్థానం ఉందని అన్నారు.

## కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సమావేశం

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు 2014 లో రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో ఉండకుండా కొడంగల్ లో కోట్లాది రూపాయలతో కేసీఆర్ ఓడిస్తే లోక్ సభ ఎన్నికల్లో మల్కాజ్ గిరి ప్రజలు కుత్బుల్లాపూర్ ప్రజలు రేవంత్ రెడ్డిని గుండెల్లో పెట్టుకొని ఢిల్లీకి పంపించారని

మల్కాజ్ గిరి ఎంపీగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి ని ఎటువంటి అభివృద్ధి పనులు చేయకుండా అప్పటి కేసీఆర్ ప్రభుత్వం అడ్డుపడిందని

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్కాజ్ గిరి పార్లమెంట్ కుత్బుల్లాపూర్ ప్రాంతాన్ని ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తామని చెప్పారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికలయ్యాక మిగతా హామీలను కూడ అమలు చేస్తామన్నారు.

కేసీఆర్,కేటీఆర్, హరీష్ రావ్ లు 2014,2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని నిరుద్యోగ భృతి ఇస్తానని ఇవ్వలేదు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రశ్నించే హక్కు కేటీఆర్, హరీష్ రావ్ లకు లేదు.

కాంగ్రెస్ ఆరు గ్యారంటీలే సునీతమ్మను గెలిపిస్తాయి.

రాష్ట్రంలో 14 ఎంపీ సీట్లను కాంగ్రెస్ గెలుస్తుందని

మల్కాజ్ గిరి, కొడంగల్ రెండు ప్రాంతాలు సీఎం రేవంత్ రెడ్డి గారికి రెండు కళ్ళు అని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రగామిన నిలుస్తుందని త్వరలో రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం కుత్బుల్లాపూర్ లో ఉంటుందన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలపరిచిన ఎంపీ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపిద్దామన్నారు.

మే 2,6,9 తేదీల్లో సునీతా మహేందర్ రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని రోడ్ షోని కాంగ్రెస్ శ్రేణులంతా జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కొలను హనుమంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, టీపీసీసీ కోఆర్డినేటర్ శోభారాణి, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి ,మాజీ కౌన్సిలర్ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ, బీఆర్ఎస్ లకు డిపాజిట్లు గల్లంతు

- తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**

పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రావని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండ జిల్లా పలు మండలాల్లో నిర్వహించిన నాగార్జునసాగర్ నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల ప్రచార సభలో ఆమె మాట్లాడారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెట్టిందని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అందుకోసం ఇండియా కూటమి గెలుపు చరిత్రాత్మక అవసరమన్నారు. రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తానన్న మోదీ వారి ఆదాయాన్ని తగ్గించారని ఆరోపించారు. బీజేపీ వారికి ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. ఎన్నికల తర్వాత రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మనుగడ ఉండదన్నారు. దేశంలోనే అత్యధిక మెజార్టీని నల్లగొండ పార్లమెంట్ నుంచి రఘువీర్‌కు అందించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి కోరారు. రాష్ట్రంలో 14 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఎన్నికల తర్వాత కొత్త రేషనకార్డులు ఇస్తామన్నారు. సాగర్‌లో 35 వేల ఎకరాలు ఎత్తిపోతల ద్వారా సాగవుతుందని వాటి పూర్తి మరమ్మతు బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. నెల్లికల్లు ఎత్తిపోతలను రూ.200 కోట్లతో రెండేళ్లలో పూర్తి చేసి ఏడు వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు.గతంలో

రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించిన చరిత్ర జానారెడ్డి అని ఆమె అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే రెండు లక్షల ఎకరాలకు, సాగర్ ప్రజలకు సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్యం తెచ్చిందని, తెలంగాణ ఇచ్చిందని, అనేక ప్రాజెక్టులు కట్టిందన్నారు. పోడుభూముల చట్టం ద్వారా రాష్ట్రంలో 8 లక్షల మందికి లబ్ధి చేకూరిందన్నారు. స్వామినాథన కమిషన ఏర్పాటును మోదీ ప్రభుత్వం విస్మరించిందన్నారు. రావి నారాయణరెడ్డికి అందించిన మెజార్టీని రఘువీర్‌రెడ్డికి అందించాలని ప్రజలను ఆమె కోరారు. కార్యకర్తలను కడుపులో పెట్టుకుని కాపాడుకుంటానని



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి అన్నారు. పార్టీ విజయం కోసం కష్టపడి సమన్వయంతో పని చేసి అత్యధిక మెజార్టీ అందించాలని ఆమె కోరారు.

## సమాచారకు చట్టం అనుసరించి రికార్డుల పరిశీలన

నిధుల్లో భారీ అవకతవకలు.

సమాచారం ఇవ్వడంలో అధికారుల నిర్లక్ష్యం

అర్జీదారుతునికి నాగరాజు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి

రాయికల్ మండలం లోని కుమ్మరి పెల్లి గ్రామంలో తునికి నాగరాజ్ ఆధ్వర్యంలో మర్రి నరేష్, ఉడుత ఆనందం, బోడుగం సత్యనారాయణ, వొళ్ళాలా నవీన్, తునికి శ్రీను, సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామపంచాయతీ రికార్డుల తరికి నిర్వహించడం జరిగింది ఇట్టి తనిఖీలో భాగంగా వార్డు మెంబర్లు మూడుసార్లు గ్రామ సభకు వార్డ్ మెంబర్ల మీటింగ్ల కు గ్రామ ఏజెండాకు హాజరు కానట్లయితే సంబంధిత అధికారులు వారిపైన చర్యలు తీసుకోవాలి కానీ వారి పైన చర్యలు తీసుకున్నారో లేదో సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో వివరణ ఇవ్వలేకపోయారు అలానే గ్రామంలో మొరంపోయుట, సానిటేషన్, ఎలక్ట్రిసిటీ బిల్లుల విషయంలో ఇతర కొన్ని పనులలో నిధుల అవకతవకలు జరిగినట్లు అనుమానం వ్యక్తం చేసారు నాగరాజు బృందం అలానే గ్రామంలో కమ్యూనిటీ టాయిలెట్స్ కోసం 20 వేల రూపాయల చెక్కు వాడగా కమ్యూనిటీ టాయిలెట్స్ ఎక్కడ నిర్మించారో వివరణ కోరగా అలాంటివి ఏమీ నిర్మించబడలేదు డబ్బులు రిటన్ మళ్ళీ గ్రామపంచాయతీలోకి వచ్చినాయి



రాలేవో తెలియదని నామమాత్రపు సమాచారం ఇవ్వగా వీటన్నిటి పట్ల పూర్తి సమాచారం కొరకు మరొకసారి రికార్డుల తనిఖీ నిర్వహిస్తానని నిధుల అవకతవకల గురించి పూర్తిస్థాయిలో పై అధికారుల ను సంప్రదిస్తానని తెలిపారు

## కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

**- డిసిసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి**

కుల్కచర్ల ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల పరిధిలోని ఘనపూర్ గ్రామంలో పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని డిసిసి ఉపాధ్యక్షులు బొలసని భీమ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు,జిల్లా నాయకులు ఘనపురం బచ్చిరెడ్డి,ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికులతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలి అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు చెప్పే దొంగ మాటలు నమ్మి మోసపోకూడదని అన్నారు.చేవెళ్ల పార్లమెంటు ఎన్నికలు ముగిసిన వెంబడే సార్వత్రిక ఎన్నికలలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి అందుతాయని వారు ధీమా వ్యక్తం చేశారు.కాబట్టి మే 13న జరగబోయే ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని రంజిత్ రెడ్డిని అధిక మెజారితో చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మైనార్టీ సెల్ అధ్యక్షులు జలీల్ బాయ్,భరత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, ఉపాధి



హామీ కార్మికులు ఉన్నారు.

ప్రజా గొంతుక

బుధవారం1 మే 2024

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కొనసాగింపు

**-అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు**

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / మంచిర్యాల్ నియోజకవర్గం

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, ఐపీఎస్,(ఐజి) మంగళవారం రోజున తన చాంబర్లో మాట్లాడుతూ సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-05-2024 నుండి 01-06-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. ఐ పి సి188, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే



వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-05-2024 నుండి 01-06-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. ఐపిసి188 హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి



వలిగొండ ఏప్రిల్ 30 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండలంలోని మాందాపురం మాజీ సర్పంచ్ బి ఆర్ ఎస్ నాయకులు సోలిపురం సాగర్ రెడ్డి మంగళవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఆయనతో పాటు బిఆర్ఎస్ నాయకులు చేరారు

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల నియోజకవర్గం చిన్న మెట్పల్లి గ్రామంలో మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో భారీగా చేరికలు జరిగాయి సుమారు మూడు వందల మంది పార్టీలో చేరారు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆర్మూర్ గంగాధర్నాయకత్వం లో జువ్వాడి కృష్ణారావు సమక్షంలోపార్టీ లో చేరారు అనంతరం జువాడి కృష్ణారావు మాట్లాడుతూ కార్యకర్తలందరికీ కూడా ప్రాధాన్యత ఉంటుందని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంటు స్థానం నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి కార్యకర్తలు సైనిక స్ఫూర్తితో పని చేయాలని పిలుపునిచ్చారు పార్టీలో చేరిన వారిలో ఎలేటి రాజేందర్రెడ్డి సంధి రెడ్డి తిరుపతిరెడ్డి మామిడి తిరుపతిరెడ్డి నాగులపల్లి రాజేశం కా టిపల్లి అంజయ్య బద్దం సంతోష్ ఎండి అసిఫ్ టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరగా భారతీయ జనతా పార్టీ నుంచి పందిరి గంగాధర్ గొల్ల సంఘం పెద్దమనిషి దాసరి అంజయ్య లద్దురి రాజిరెడ్డి లద్దురి రమేష్ కురుమ సంఘం పెదగిరి సతీష్ తదితరులు చేరారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ సత్యనారాయణ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్



రెడ్డి సరికిల నరేష్ కాస సంజీవ్ తదితరులు ఉన్నారు.

## మంచిర్యాల జిల్లాలో 71 పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత

**-డిఇఓ యాదయ్య**

ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల జిల్లా మంగళవారం 10వ తరగతి పరీక్షల్లో జిల్లాలో 92-42 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా బాలురు 91. 36% బాలికలు 93. 52 శాతం ఉత్తీర్ణత అయ్యారని పేర్కొన్నారు జిల్లావ్యాప్తంగా పదవ తరగతి 9 283 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 8 579 మంది ఉత్తీర్ణులైనారు 704 విద్యార్థులు ఫెయిల్ అయినట్లు వెల్లడించారు 108 మంది 100 పర్సెంట్ సాధించారు అని డీఈవో యాదయ్య పేర్కొన్నారు.

## ముదిగొండ గురుకుల ప్రతిభ...

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ముదిగొండ గురుకులం 80 మంది విద్యార్థులకు గాను 80మంది పాస్ అయ్యి 100% రిజల్ట్స్ ను సాధించినారు. బి. మహేష్ అనే విద్యార్థి 9.8 జి పి ఏ తో పాఠశాల టాపర్ గా నిలిచాడు. ఈ గురుకులం నుండి 12 మంది విద్యార్థులు 9జి పి ఏ కు పైగా సాధించి ముదిగొండ, మధిర మండలంలోనే టాపర్ గా నిలిచి నందుకు ఖమ్మం జిల్లా ఆర్ సి ఓ గారు విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినంధించిన్నారు. అదేవిధంగా మా గురుకులం నుండి అంచెలంచలుగా పెరుగుతున్నందుకు గురుకుల ప్రిన్సిపాల్ ఎల్. ఉపేందర్, వైస్ ప్రిన్సిపాల్ షాహీన్ సుల్తా లు సంతోషాన్ని వ్యక్త పరిచినారు. ఎంతో కష్ట పడ్డ విద్యార్థులను, ఉపాధ్యాయులన గురుకుల పేరెంట్స్ కమిటీ, మరియు విద్యార్థుల తల్లి దండ్రులు అభినంధించినారు.

## పోర్టల్ ద్వారా బాధితుడికి ఫోను అప్పగించిన ఎస్సై




( ప్రజా గొంతుక) న్యూస్ (గంగారం)

బావురుగొండ గ్రామానికి చెందిన ముడిగ. భిక్షపతి %ం/శీ% సమ్మయ్య తన మొబైల్ ఫోన్ పోయిందని గంగారం పోలీసు స్టేషన్ లో దరఖాస్తు చేయగా గంగారం %వా×% రవి కుమార్ సార్ అట్టి ఫోన్ ని %జజు×=% పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి ఈ రోజు బాధితుడికి అప్పగించడం జరిగింది

## వేసవి సెలవులలో ఊరు వెళ్లేవారు జాగ్రత్త

**మందమరి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి**

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా:



మంచిర్యాల జిల్లా మందమరి పోలీస్ సర్కిల్ పరిధిలోగల ఊర్లలో మరియు పట్టణాలలో పల్లెటూరులో ఉన్న వారందరికీ మందమరి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి పలు సూచనలు చేశారు ఎవరైనా ఊర్లకు వెళ్లేవారు ఉంటే దయచేసి స్థానిక పోలీస్ స్టేషన్లో లో సమాచారం ఇచ్చి వెళ్లినట్టు అయితే పోలీసు వారి కన్ను వారి యొక్క ఇల్లు మీద ఉంటుందని రాత్రిపూట ఆ యొక్క ఊరు మరియు ఆ యొక్క వీధులలో పెట్రోలింగ్ పటిష్టంగా చేపట్టడం జరుగుతుందని ఊరికి వెళ్లేవారు ఇంటికి తాళం వేసి ముందర డోర్ కటన్ వేసి తాళాలు కనబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని బంగారం మరియు నగదు ఏమైనా ఉంటే బ్యాంకు లాకర్లలో భద్రపరచడం మంచిదని పిల్లలను చెరువులు మరియు వాగుల దగ్గరకి వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త చూసుకోవాలని ఎండ పట్ల కూడా పలు జాగ్రత్తలు తీసుకోవాలని వీధులలో ఎవరైనా కొత్తవారు కనిపించినచో పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని ఏదైనా సమస్య వస్తే డయల్ 100 కి కోరడం జరిగింది

## బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం




కల్వకుర్తి నియోజకవర్గం (ప్రజా గొంతుక ప్రతినిధి బివి.పార్థు)

ఆమనగల్లు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జైపాల్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూలు అభ్యర్థి మాజీ ఐపిఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రజా సేవే పరమావధిగా ప్రజలకు నిరంతరం సేవ చేయాలనే ఉద్దేశంతో తన ఉన్నతమైన ఐపిఎస్ ఉద్యోగాన్ని వదిలిపెట్టి మన ముందుకు వచ్చిన నాయకుడిని గెలిపించి పార్లమెంటుకు పంపించి తన గళాన్ని వినిపించడానికి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి, కాంగ్రెస్ పార్టీల గ్రాఫ్ అమాంతం పడిపోయిందాని, నాగర్ కర్నూల్ పార్లమెంట్ గెలుపు ఆపడం ఎవరి తరం కాదని ఎద్దేవా చేశారు. రేపు ఆమనగల్లులో నిర్వహించే గిరిజన గర్జన సభను విజయవంతం చేయాలని ఈ సభకు ముఖ్య అతిథిగా పాల్గొనాలని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ను ఆహ్వానించినట్లు తెలిపారు. గిరిజనుల అభివృద్ధి కోసం ఎస్టి సబ్ ప్లాన్ ద్వారా 12500 కోట్ల రూపాయలతో ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. నియోజకవర్గానికి 150 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేయించి 40 తండాలకు బిటి రోడ్లను మంజూరు చేశామని చెప్పారు. ఆమనగల్లులో 2 కోట్ల రూపాయలతో సేవాలాల్ భవనం నిర్మాణానికి కృషి చేసింది బిఆర్ఎస్ పార్టీనే అన్నారు.నాగర్ కర్నూల్ కాంగ్రెస్స్ పార్టీ అభ్యర్థి మల్లు రవి రెండు సార్లు ఎంపి అయి నాగర్ కర్నూల్ కు ఏం చేశావని ఓట్లు అడగాడానికి ప్రజల వద్దకు వస్తున్నావో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ మాజీ డైరెక్టర్, కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్య, జడ్పిటిసి దశరథ్ నాయక్, ఎంపీటీసీ దోనాదుల కుమార్, మండల అధ్యక్షులు పొనుగోటి అర్జున్ రావు, పట్టణ అధ్యక్షుడు పత్య నాయక్, మైనార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్స్ సురమళ్ళ సుభాష్, రమేష్ నాయక్, సీనియర్ నాయకులు దశరథ్ నాయక్, ఎంగలి రఘు, వస్పుల సాయిలు, కోట శీను, రూపం వెంకట్ రెడ్డి, శీను నాయక్ యూత్ వింగ్ అధ్యక్షుడు దేరంగుల వెంకటేష్, చంద్రశేఖర్ రెడ్డి, ఎనుమల్ల రమేష్, కొమ్ము ప్రసాద్, చలీచీమల సతీష్, సైదులు గౌడ్, వస్పుల రంజిత్, గణేష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## జీవన్ రెడ్డి గెలుపు కోసం బీరప్ప స్వామికి ముడుపులు కట్టిన జువ్వాడి కృష్ణారావు



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ కోరుట్ల నియోజకవర్గం చిన్న మెట్పల్లి గ్రామంలో ప్రసిద్ధి చెందిన బీరప్ప స్వామి ఆలయంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ముడుపులు కట్టారు అనంతరం బీరప్ప పట్నల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కృష్ణారావు వెంట కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతంరాజ%శీ% బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరమాండ్ల సత్యనారాయణ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆర్మూర్ గంగాధర్ కుర్మ ఎర్రన్న మల్లయ్య మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు బొల్లి నరసయ్య ఎండి రహీం సంధి రెడ్డి అనంతరెడ్డి నాగులపల్లి జైరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కార్యకర్తలకు అండగా జంగిటి విద్యానాథ్

**కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన జంగిటి విద్యానాథ్**

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం



బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో జంగిటి విద్యనాథ్ పలు కుటుంబాలను పరామర్శించి,ఆర్థిక సహాయం అందించారు.మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రాగిశెట్టి కిషన్ భార్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి జంగిటి విద్యానాథ్ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అనంతరం జనగామలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి వెళుతుండగా బైక్ పై నుండి పడి గాయాల పాలైన పార్టీ కార్యకర్త కర్రె రవి లను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన జంగిటి విద్యానాథ్. ఈ కార్యక్రమంలో అల్వాల ఎల్లయ్య ,పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కర్రె నరేష్, మాసపేట రవీందర్ రెడ్డి, వేముల వెంకట్ గౌడ్ ,గంగరబోయిన మహేందర్ ,సందెల రాములు, దిడ్డిగ రమేష్ ,కోండ్ర జార్జీ తదితరులు పాల్గొన్నారు.



## పది ఫలితాల్లో శ్రీ చైతన్య ప్రభంజనం

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



కోరుట్ల పట్టణం సాయిరాంపుర కాలనీలో గల శ్రీ చైతన్య పాఠశాల పదవ తరగతి ఫలితాల్లో గత పది సంవత్సరాలుగా పట్టణంలో ప్రథమ స్థానంలో ఉంది ఈసారి కూడా కే. శ్రీజ 10 జీపీఏ ,శ్రీ అక్షర 10 జిపిఏ, ఆయేషా ఫిర్దోస్ 10 జీపీఏ, సాత్విక 9.8 ,సుమేరా ఫిర్దోస్ 9.8, జియావుద్దీన్ 9.8, 9 మరియు ఆపై జిపిఏ 30 మంది విద్యార్థులు సాధించారు పాఠశాల ప్రిన్సిపల్ రేణుక మాట్లాడుతూ ఈ ఫలితాలకు టెన్త్ రివిజన్ ప్రోగ్రాం టెక్నో కరికులం ఎంతగానో ఉపయోగపడిందన్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య ,చైర్మన్ శ్రీధర్ ,ఏజీఎం రాజు, అకాడమిక్ కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, అకాడమిక్ డీన్ రాజా ,సి బ్యాచ్ ఇంచార్జ్ అనిల్, పదోతరగతి ఇంచార్జ్ నరహరి ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో చేరికలు





ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

మునుగోడు ఎమ్మెల్యే భువనగిరి పార్లమెంట్ ఇంచార్జీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో బిజెపి సీనియర్ నాయకులు వరకాంతం జంగారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.జంగారెడ్డి తోపాటు బిజెపి,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు దాదాపుగా వంద మంది వరకు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారి అందరికీ కోమటి రెడ్డిరాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. వరకాంతంజంగారెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రావడం మంచి శుభపరిణామమని జంగారెడ్డి సేవలు పార్టీకి అవసరమని అన్నారు.జంగారెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వారి అందరికీ నన్ను నమ్మి వచ్చిన నాయకులకు,కార్యకర్తలకు అందుబాటులో ఉండి మీయొక్క గ్రామల అభివృద్ధికి కృషి చేస్తానని‌అన్నారు.కాంగ్రెస్ పార్టీకి మీయొక్క సహకారం అందించాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకోసం పని చేయాలని కోరారు. మీ గ్రామం నుండీ అధికమెజారిటీ రావాలని నాయకులనుద్దేశించి అన్నారు.జంగారెడ్డిమాట్లాడుతూ డి నాగవరం గ్రామం అభివృద్ధిలో చాలా వెనుకబడి పోయిందని మా గ్రామాన్ని అభివృద్ధి చేసే భాధ్యత మిదేనని అన్నారు.గ్రామ అభివృద్ది కోసం మాకు ఏపని అప్పజెప్పినా శక్తివంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు.డి నాగవరం గ్రామ చెరువులోకి మూసి కాల్వను తీసుకువచ్చి నాగవరం చెరువును నింపాలని కోరారు.నీళ్లు లేక కరువు ప్రాంతంగా మారిందని అన్నారు. ఈ ప్రాంతంలో కరువు పోవాలంటే మూసి జలాలతో నింపాలని ఇక్కడికి వచ్చిన నాయకులు కోరారు.రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా నాగవరం చెరువును మూసి జలాలతో నింపుతానని హామీ ఇచ్చారు రాబోయే రోజుల్లో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కటి అర్హులైన ప్రతి ఒక్కరికి అందేటట్లు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ జెడ్పీటీసీ చిలుకూరిప్రభాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకులఇంద్రసేనారెడ్డి,చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్,మున్సిపల్ అధ్యక్షులు సుర్వినర్సింహాగౌడ్,జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు పాశంసంజయ్ బాబు,డి నాగవరం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కసుధాకర్ రెడ్డి, సురుకంటి మోహన్ రెడ్డి,రాశాలజంగయ్య,కొలనుశ్రీనివాస్ రెడ్డి, పన్నాలరాజీరెడ్డి,బొమ్మ మైసయ్య, నురుగుశ్రీను సురుకంటి సత్తిరెడ్డి,గట్టు పెద్ద రామచంద్రం ఊదరి రమేశ్ చిమకండ్లశ్రీను వెంకటేష్ జే రామకృష్ణ బొమ్మ భిక్షం, బొమ్మసాలయ్య,కుంటి యాదయ్య జంగం శ్రీనివాస్ రెడ్డి,అత్తపురం వెంకట్ రెడ్డి, నురుకంటి రవీందర్ రెడ్డి,అనూప్ రెడ్డి,సురేందర్ రెడ్డి,నరేందర్ రెడ్డి అదిములం శ్రీను,రామాచారి,పున్న యాదగిరి గట్టురవి,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల ఇంటింటికి ప్రచారం



జిల్లా నాయకులు సద్ది సోమిరెడ్డి.

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో బిజెపి భువనగిరి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్,ని భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా నాయకులు సద్ది సోమిరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు అనంతరం మాట్లాడుతూ 10 ఏళ్ల మోడీ పాలనలో దేశం సుభిక్షంగా సురక్షితంగా ఉందని అందుకు మరోసారి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని దేశ అభివృద్ధి కోసం అన్ని వర్గాల ప్రజలు మోడీ పాలనను కోరుకుంటున్నారని అన్నారు. అలాగే ఈసారి కూడా భువనగిరి పార్లమెంట్ స్థానంలో బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలిపిస్తే మన జనగామ ప్రాంత అభివృద్ధికి మరింత కృషి చేస్తారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతోనే రాష్ట్రంలోని ప్రతి గ్రామాలకు నిధులు వస్తున్నాయని అన్నారు. నరేంద్ర మోడీ కృషితోనే జాతీయ రహదారులు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రపంచ దేశాలు కూడా భారతదేశ పై నరేంద్ర మోడీ పాలనన మీద హర్షం వ్యక్తం చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ గద్దరాజు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు జంజాల సురేష్, మండల నాయకులు గద్దోజు రవీంద్ర చారి, గద్ద శ్రీకాంత్, ప్రవీణ్, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఐ రక్షక్ ద్వితీయ వార్షికోత్సవం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండల కేంద్రంలోనీ ఆర్టీఐ రక్షక్ రాష్ట్ర కార్యలయంలో ఆర్టీఐ రక్షక్ సంస్థ యొక్క ద్వితీయ వార్షికొ త్సవం సందర్భంగా ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అద్యక్షులు ఆర్టీఐ సతీష్ తో కెక్ కట్ చేయించి సంస్థ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఆర్టీఐ సతీష్ మాట్లాడుతూ సంస్థ ఏర్పాటై 2సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రక్షక్ సభ్యులు సమాజంలో సామాజిక భాద్యతగా ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వంతో పోరాడుతున్న ఆర్టీఐ కార్యకర్తలకు శుభా కాంక్షలు తెలియజేశారు.చౌటుప్పల్ మండల్ జాయింట్ సెక్రెటరీ ఊదరి శ్రీకాంత్ ను నియమించడం జరిగినది ఈ కార్యక్రమంలో రోషనగరి యాదయ్య,లందగిరిసాయి,బుగ్గ రాములు, ఐతరాజు అశోక్,కత్తులరవి, తదితరులు పాల్గొన్నారు.

# రక్త దాతలే... ప్రాణ దాతలు. :: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

-స్వీప్ కార్యక్రమములో భాగంగా

-జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.



ములుగు ఏప్రిల్ 30: స్వీప్ జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేడు రక్త దానం చేసిన రక్తదాతలే ప్రాణ దాతలని రక్తం దానం చేయడం ద్వారా ఒక కుటుంబాన్ని ఆదుకున్నవారు ఔతారని ఆపద సమయంలో కూడా రక్తదానం చేయడానికి ముందు కు రావాలని అన్నారు. స్వీప్ కార్యక్రమములో భాగంగా జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పార్లమెంట్ లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ శాతం పెంపొందించ డానికి వినూత్నంగా జిల్లా కేంద్రములో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగిందని, సేకరించిన రక్తాన్ని రెడ్ క్రాస్ ద్వారా వివిధ ప్రాంతాలలో తలసేమియావ్యాధితో బాధ పడుతున్న చిన్నారులకు అందించడం జరుగుతుందని తెలిపారు.

పార్లమెంట్ లోక్ సభ ఎన్నికలలో ఇదే స్ఫూర్తితో అధికారులు, ఉద్యోగులు , యువకులు, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరిని తమ ఓటును ఉపయోగించుకునే విధంగా వారికి అవగాహన కల్పించి ఓటింగ్ శాతం పెంచే విధంగా ప్రయత్నం చేయాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని, ఓటింగ్ ద్వారానే మంచి ప్రభుత్వాన్ని ఎంచుకునే అవకాశం ఉంటుంది కాబట్టి, ప్రతి ఒక్కరు మే 13వ తేదీన జరిగే పోలింగ్ లో అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని ఎక్కువ పోలింగ్ శాతం నమోదు అయిన జిల్లాగా రికార్డ్ సృష్టించేందుకు ప్రయత్నిస్తూ ఇతర జిల్లాలోని ఓటర్లకు స్ఫూర్తిగా నిలవాలని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఓటు వేయడమే కాకుండా తమ చుట్టుపక్కల ఉన్న ఓటర్లు ఓటు వేసేలా కృషి చేయాల న్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వేసవి దృష్ట్యా తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో పాటు మిగతా సౌకర్యాలను కల్పిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి రెండు కిలోమీటర్ల దూరంలోపు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు యువత ప్రజాస్వామ్యానికి అంబాసిడర్లు(రాయబారులు)గా పనిచేసి, ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు తమ వంతు కృషి చేయాలన్నారు.తల్లిదండ్రులే కాకుండా తమ చుట్టుపక్కల ఉన్న ఓటర్లు ఎన్నికల్లో ఓటు వేసేవిధంగా యువత చైతన్య వంతం చేయాలన్నారు. ప్రజాస్వామ్యానికి మూలాధార మైన ఓటును ఎన్నికల్లో ఓటర్లు వినియోగించుకోవాలని కోరారు.

ఈ సందర్భంగా జిల్లా స్వీప్ నోడల్ అధికారి డి ఆర్ డి ఎ శ్రీనివాస్ కుమార్ 55 సారి రక్తాన్ని దానం చేసిన నందుకు కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

ఈ శిబిరం లో పాల్గొనడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పాల్గొన్న అధికారులకు , ఉద్యోగులకు, యువకులకు,

మహిళలకు కలెక్టర్ అభినందించారు.ఈ రక్తదాన శిబిరం లో మొత్తం 174 మంది రక్తాన్ని అందించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, ఎస్ సి కార్పొరేషన్ ఈ డి తుల రవి , పంచాయతి రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, డి పి ఆర్ ఓ ఏం డి రఫిక్, జిల్లా మైనారిటీ అధికారిని ప్రేమలత, జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లెనిన , జిల్లా వ్యవసాయ అధికారి విజయ చంద్ర, డి పి యమ్ సతీష్ , ఏ పి డి ఈ జి ఎస్ వెంకటనారాయణ , ఇతర అధికారులు, ఉద్యోగులు , యువకులు పాల్గొన్నారు.

# నేడు హర్ ఘావ్ - ఏక్ గంటే కార్యక్రమంలో భాగంగా



ప్రజా గొంతుక ప్రతినిధి//మక్తల్//

మక్తల్ నియోజకవర్గం అమరచింత మండలంలోనీ ప్రియదర్శిని జూరాల, ఈర్లదిన్నె, మిట్ల నందిమల్లె, చింతరెడ్డి పల్లె, గ్రామాలలో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి గారిని విజయం సాధించే దిశగా అడుగులు ఏ విధంగా వెయ్యాలనే అంశాలపై ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి గారు, జెడ్పీ చైర్మన్ శ్రీమతి స్వర్ణ సుధాకర్ రెడ్డి గారు,మండల ఎన్నికల ఇన్చార్జి కేశం నాగరాజ్ గౌడ్ గారు, మరియు మండల స్థాయి ముఖ్య నాయకులు పాల్గొన్నారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామ పెద్దలను గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కార మార్గాలను తప్పకుండా చూస్తామన్నారు

# ఎస్ఎస్సి ఫలితాల్లో ఆశ్రమ పాఠశాల విద్యార్థి శివ మండల టాపర్

పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచందర్



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల ఉమ్మడి మండల పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థి కె. శివ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎస్ఎస్సి ఫలితాల్లో చౌడపూర్ మండలంలోనే ఉత్తమ ప్రతిభ కనబరిచి మండల టాపరుగా నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. బాలచందర్ అన్నారు.నిరుపేద కుటుంబానికి చెందిన శివ పదో తరగతిలో కష్టపడి బాగా చదువుకొని ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు పాఠశాల ఉపాధ్యాయులు శు భాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా రాళ్ల బండి బాలాజీ రాజు పదవీ విరమణ కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి // చర్ల //



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వెంకటేశ్వర విలాస్ లో రాళ్ల బండి బాలాజీ రాజు పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించిన కుటుంబ సభ్యులు ...ప్రముఖ సంఘ సేవకులు గాదె. మాధవరెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం నన్నపనేని మోహన్ హైస్కూల్లో ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా నాలుగు దశాబ్దాల కాలం పాటు విద్యార్థినీ, విద్యార్థులకు ఎన్నో సేవలు అందించన ఘనత ఆయన సొంతమని విద్యార్థులు జీవితంలో ఎదగాలంటే కచ్చితంగా విద్య అనేది చాలా అవసరం అని విద్యుత్ తోనే ఉన్నత శిఖరాలకు చేరుకునే అవకాశం ఉందని, తెలిపారు. మంగళవారం పదవి విరమణ పొందుతున్న శుభ సందర్భంగా సాల్వాతో ఘనంగా సత్కరించడం జరిగిందని, బాలాజీ రాజు శేష జీవితం ఎంతో ఆనందంగా, ఆరోగ్యంగా గడపాలని ఒక కవిగా, ఒక అవధానిగా ఈ విరామ సమయంలో ఇంకా మరికొన్ని పుస్తకాలు వ్రాయాలని అవి ఎంతో మందికి ఆదర్శంగా నిలవాలని కవులకి, కళాకారులకి ప్రతి విద్యార్థికి అందుబాటులో ఉండి మీ విశేషమైన సేవలను అందించాలని మీ అన్నగారైన రాళ్ల బండి కవిత ప్రసాద్ పేరు ప్రఖ్యాతలని భవిష్యత్తులో మీరు నిలబెట్టాలని ఆ శ్రీరామచంద్రుడు మీకు అన్ని విధాల ఆరోగ్యం, ఆయుషు కలగజేయాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నన్నపనేని హై స్కూల్ హెడ్మాస్టర్ రామకృష్ణ, ఎం.ఈ.ఓ. సమ్మయ్య, గ్రంధి. సత్యనారాయణ, రామ్మోహన్, బోళ్ళ. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరిక

## నల్లగొండ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయం

ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:



బిఆర్ఎస్ పార్టీ నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ డిండి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన రోడ్ షోలో రామావత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ సభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ కుమార్ అధ్యక్షతన మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఎస్పీ పార్టీ డిండి మండల అధ్యక్షులు ఎలిమినేటి వెంకట్ ద్రావిడ్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు ఆయనతో పాటు వివిధ పార్టీలకు చెందిన వందలాది మంది నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా వెంకట్ ద్రావిడ్ మాట్లాడుతూ గత నాలుగు నెలల నుండి రాష్ట్రంలో జరుగుతున్నటువంటి పరిస్థితులను గమనించి బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉన్నదని తెలంగాణ వాదం బతకాలి అంటే మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని తెలంగాణ అభివృద్ధి జరగాలంటే అది బిఆర్ఎస్ కెసిఆర్ తోనే సాధ్యమని ఆయన అన్నారు బీఎస్పీ పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా బిఆర్ఎస్ లో చేరారని వారి అడుగుజాడల్లో నడుస్తూ బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని నల్లగొండ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గెలుపుకై కష్టపడతామని ఈ సందర్భంగా తెలిపారు.

# మహ్మద్ బురాన్ మృతి బాధాకరం.

బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్

ప్రజా గొంతుక ప్రతినిధి/డిండి:



డిండి మండలం ఎర్రారం గ్రామానికి చెందిన మహ్మద్ బురాన్ గుండె పోటుతో మృతి చెందడం బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం బురాన్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి సంతాపం తెలిపారు.బురాన్ మృతి బిఆర్ఎస్ పార్టీకి, కుటుంబానికి తీరనిలోటని అన్నారు.ఆయన వెంట ఎంపీపీ సలహాదారు మాధవరం జనార్దన్ రావు, మాజీ ఎంపీపీ రమావత్ వెంకట్రాం,మాజీ సర్పంచ్ జాకీర్,దర్శనం విష్ణు, నారమోని వెంకటయ్య, వడ్లకొండ జంగయ్య,షాబిన్, భషీర్, సురేష్,కరీం జానీ,జహంగీర్, హాజర్, అబ్దుల్ సమి, షాదా,తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో సత్తా చాటిన శ్రీ నలంద పాఠశాల

**-నాగపురి హంసిక, డి. సిరికి 10/10 జీపీఏ**

తొర్రూరు ఏప్రిల్ 30 (ప్రజా గొంతుక




రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో పట్టణంలోని శ్రీ నలంద విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. మొదటి బ్యాచ్ లోనే ఇద్దరు విద్యార్థులు 10 జీపీఏ సాధించి పాఠశాల పేరును నిలిపారు. మొత్తం 16 మంది విద్యార్థుల్లో నాగపురి హంసిక, దేవులపల్లి సిరిలు 10/10 జీపీఏ సాధించారు. మిగతా విద్యార్థులు మెరుగైన జీపీఏలు సాధించి ప్రతిభ కనబర్చారు. ముగ్గురు 9.7 జీపీఏ సాధించగా , మరో ముగ్గురు 9.5 జీపీఏ, 9.3 జీపీఏలు , ఒక్కొక్కరు చొప్పున 9.2 జీపీఏ, 9 జీపీఏలు సాధించి సత్తా చాటారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగు రవీందర్, యాజమాన్యం అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తొలి బ్యాచ్ లోనే ఇద్దరు విద్యార్థులు 10 జిపిఏ సాధించడం గర్వంగా ఉందని తెలిపారు. దీనికి శ్రీ చైతన్య మేనేజ్మెంట్ అనుసరిస్తున్న టెక్నో కరిక్యులం, ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారమే కారణమన్నారు. అకడమిక్ డీన్ డి.యాకన్న మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలను సాధించడంలో ఫేజ్ రివిజన్ ప్రోగ్రాం దోహద పడిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీజీఎం చేతన్, ఏజీఎం రాజేశ్వర్ రెడ్డి,స్టేట్ కోఆర్డినేటర్ జయరాజ్,జెడ్ ఏసీ కోటేశ్వరరావు,ఏజెడ్ ఏసీ శ్రీహరి,ప్రైమరీ కోఆర్డినేటర్ అశ్విని,ప్రైమరీ ఇన్చార్జ్ పుష్ప, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ శ్వేతారెడ్డి,10వ తరగతి ఇన్చార్జి రాజశేఖర్, తల్లిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రఘురామి రెడ్డి గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదు

**-కొత్తగూడెం నియోజకవర్గం నుంచి లక్ష మెజార్టీని అందిస్తాం**
**-కాంగ్రెస్, కమ్యూనిస్టు కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలి**
**-కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి) ఏప్రిల్ 30/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ( కొత్తగూడెం) ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం నుంచి మిత్రపక్షాల మద్దతుతో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రఘురామి రెడ్డి గెలుపును మతతత్వ శక్తులకు, దానికి పరోక్షంగా సహకరించే ఏ శక్తి అడ్డుకోలేదని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. పట్టణంలోని తాటిపల్లి రెసిడెన్సీ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన కాంగ్రెస్, సిపిఐ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రజల కష్టాలు తెలిసిన కాంగ్రెస్, కమ్యూనిస్టులకు మాత్రమే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలు విశ్వాశ్వసిస్తున్నారని, వారి నమ్మకానికి అనుగుణంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. బిజెపికి గాని, బిఆర్ఎస్కు గాని రాష్ట్రంలో ప్రజా బలం లేదని, అంగబలం, అర్ధబలంతో, సెంటిమెంటుతో సీట్లు సాదించేందుకు పాట్లుపడుతోందని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం నుంచి రఘురామి రెడ్డికి లక్ష మెజారిటీ అందించే లక్ష్యంతో కాంగ్రెస్, క్యమునిస్టు కర్కర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య, కొత్వాల శ్రీను, కంచర్ల చంద్రశేఖర్, ఆళ్ల మురళి, నాగ సీతారాములు, ఎడవల్లి కృష్ణ, కోనేరు సత్యనారాయణ, జెవిఎస్ చౌదరి, సిపిఐ జిల్లా నాయకులు ముత్యాల విశ్వనాథం, చంద్రగిరి శ్రీనివాసరావు, దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, వి పూర్ణచందర్ రావు, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినీ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక ప్రతినిధి//మక్తల్//



ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో పదవ తరగతి ఫలితాలను విడుదల చేయడం జరిగింది. లిమక్తల్ నియోజకవర్గంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ,విద్యార్థులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపిన మక్తల్ శాసన సభ్యులు గౌ॥శ్రీ వాకిటి శ్రీహరి గారు భవిష్యత్తులో మంచిగా చదువుకొని,అత్యున్నత స్థాయికి ఎదిగి ప్రభుత్వ రంగంలో ఉద్యోగం సాధించి మీ గ్రామానికి, మీ తల్లిదండ్రులకు, మక్తల్ నియోజకవర్గ ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు..మీ శ్రీ వాకిటి శ్రీహరిలి శాసన సభ్యులు మక్తల్ నియోజకవర్గం

## గడ్డం వంశీ కృష్ణను భారీ మెజారిటీతో గెలిపిద్దాం..!!

**- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

ప్రజా గొంతుక ఓదెల :

ఎన్నికల ముందు రైతులు పండించిన వరి ధాన్యం గింజ తరుగు లేకుండా కొనిపిస్తానని మాట ఇచ్చి ప్రస్తుతం ఆ మాట నిలబెట్టుకున్నానని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. ఓదెల మండల కేంద్రంలోని జగదంబ సెంటర్ వద్ద మంగళవారం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ తో కలిసి కార్నర్ సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..

బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతులు పండించిన వరి ధాన్యం ను బస్తాకు నాలుగు నుంచి ఐదు కిలోలు తరుగు పేర దోపిడి చేశారు అన్నారు. ప్రస్తుతం రైతులు పండించిన వరి ధాన్యము నుంచి గింజ కటింగ్ లేకుండా ఐకెపి గానీ, సింగిల్ విండో సొసైటీలో కానీ ధాన్యం కొనడం జరుగుతుంది అన్నారు. ఇసుక కూడా ఎలాంటి దోపిడీ జరగకుండా ట్రాక్టర్ల ద్వారా అందించడం జరుగుతుంది అన్నారు. వరి ధాన్యం కొన్న వెంటనే ట్రక్ సీట్ రైతుకిచ్చి కేవలం మూడు రోజుల్లోనే రైతులకు డబ్బులు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఎస్సారెస్పీలో సరిగా నీరు లేకున్నా సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి ఎస్ ఆర్ ఎస్ పి డి86, డి83 కాలువల ద్వారా సాగునీరు అందించి రైతుల పంటలను కాపాడడం జరిగింది అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ కట్టి హుస్సేన్ మియా వాగు పరివాహక ప్రాంత రైతులకు రెండు పంటలకు పుష్కలంగా సాగునీరు అందిస్తానని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చిన ప్రకారం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల విద్యుత్ మాఫీ, 500 కే గ్యాస్ సిలిండర్ తో పాటు వచ్చే పంద్రాగస్టు లోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీ జరుగుతుంది అన్నారు. వచ్చే వానకాలం పంట నుంచే 500 రూపాయలు రైతులకు బోనస్ ఇవ్వడం జరుగుతుంది అన్నారు. తెలంగాణ ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధీ కేంద్రంలో రాహుల్ ప్రధానమంత్రి చేస్తే ఐదు పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుంది అన్నారు. స్వామినాథన్ కమిటీ ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధర, ఉపాధి హామీ కూలీలకు రూపాయలు 400 , ప్రతి తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళకు లక్ష రూపాయలు, సంవత్సరముకు 30 లక్షల ఉద్యోగాలు, రాజీవ్ ఆరోగ్యశ్రీ 25 లక్షలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇండ్లు లేని వారందరికీ జూన్ 15 నుంచి ఇందిరమ్మ ఇండ్లకు ఐదు లక్షలు ఇవ్వడం జరుగుతుంది అన్నారు.



ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంటు ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే ఆరపల్లి మోహన్. పెద్దపల్లి అసెంబ్లీ కో ఆర్డినేటర్ రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, ఓదెల కాంగ్రెస్ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, కోట శ్రీనివాస్ గౌడ్, జైపాల్ రెడ్డి , గోపు నారాయణ రెడ్డి, అన్నయ్య గౌడ్, జడ్పీటీసీ లు మినుపాల ప్రకాష్ రావు, బొద్దుల లక్ష్మణ్, బండారి రాంమూర్తి, చీకట్ల మొండయ్యా, అళ్ల సుమన్ రెడ్డి, రెడ్డి రజినీకాంత్, బైరి రవి, సాయిరి మహేందర్, అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, కల్లెపల్లి జాని,గుండేటి ఐలయ్య.అల్లం సతీష్. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కులం మతం గాని వివక్షత లేకుండా అందరు సమానులే...




**- ఓదెల తహశీల్దార్ యాకన్న**

ప్రజా గొంతుక ఓదెల :

జాతీయ పౌర హక్కుల దినోత్సవం పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓదెల మండలంలోని గూడెం గ్రామంలో దళిత కాలనిలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా తహశీల్దార్ యాకన్న మాట్లాడుతూ,, జాతి కులం మతం గాని వివక్షత లేకుండా అందరు సమానులే అనే ఆలోచన అందరికి కలగాలని తెలిపారు ఈ కార్యక్రమం లో గ్రామ ప్రత్యేక అధికారి, గిర్దావర్ నర్సింగం, ఏఎస్ఐ సుధాకర్. పంచాయతీ కార్యదర్శి, మరియు దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బచ్చన్నపేటలో కార్నర్ మీటింగ్ విజయవంతం చేయండి

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

రాష్ట్రంలో త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో, భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా బచ్చన్నపేట మండల కేంద్రంలో బుధవారం రోజున భారీ కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. పార్లమెంటు ఇంచార్జ్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి లు పాల్గొనున్నారు. గోపాల్ నగర్ చౌరస్తా నుండి బచ్చన్నపేట చౌరస్తా వరకుభారీర్యాలీనిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ, బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి తెలిపారు. కార్యకర్తలు నాయకులు అభిమానులు మండలంలోని పలు గ్రామాల నుండి పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పార్లమెంట్ ఎన్నికల కోసం బిజెపి టిఆర్ఎస్ రెండు, పార్టీలు కలిసి పనిచేస్తున్నాయని దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో ఇరు పార్టీలకు సరైన బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంట్ జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ గంగ భవాని, కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిటి విద్యనాథ్ మాసాపేట రవీందర్ రెడ్డి, వేముల వెంకట్ గౌడ్, దిడిగా రమేష్, మహేందర్ ,నరేష్, జిల్లా సోషల్ మీడియా క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్,నారాయణపురం మండలాల ముఖ్య కార్యకర్తలతో సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి సూర్యపేట ఎమ్మెల్యే గుంట కండ్లజగదీశ్ రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటిసందీప్ రెడ్డి,భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామమల్లేశ్,మాజీ శాసనసభ సభ్యులు కూసుకుంట్లప్రభాకర్ రెడ్డి,బూడిద బిక్షమయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

## గడ్డం వంశి ని భారీ మెజార్టీతో గెలిపించండి..

**- సిపిఐ కార్యదర్శి కామ్రేడ్ కోడం స్వామి**

ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,, రాష్ట్రంలో సిపిఐ మరియు కాంగ్రెస్ పొత్తులో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి అయినా గడ్డం వంశి ని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీకి పిలుపునివ్వడం జరిగింది. అన్నారు అందులో భాగంగా కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే పేదలకు సరైన న్యాయం జరుగుతుందని గత పదిహేను బిజెపి అధికారంలో ఉండి పేదలకు చేసింది ఏమీ లేదని చెప్పారు బిజెపి ప్రభుత్వం ఆదానీ అంబానీలో అలాంటి వారికి కొమ్ము కాస్త కాసిందని తెలపడం జరిగింది. పేదలకు న్యాయం జరగాలంటే



కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ ఓదెల మండల కార్యదర్శి కామ్రేడ్ కోడం స్వామి మరియు మండల సహకార దర్శి ఆళ్ల శ్రీనివాసరెడ్డి సిపిఐ పెద్దపల్లి జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లె గట్టయ్య మరియు హమాలీ కార్మికులు శంకరయ్య వేల్పుల లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రివర్యులు సీతక్క



ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశకు గురి కాకుండా మళ్ళీ ప్రయత్నించి విజయం సాధించాలి.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కే అనిల్ కుమార్.

ములుగు ఏప్రిల్ 30: మంగళవారం వెలువడిన పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క.ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన వారు నిరాశకు గురి కాకుండా తిరిగి మళ్ళీ ప్రయ త్నించి విజయం సాధించాలనీ, మీరు చదువే చదువు, సమాజానికి సమాజ అభివృద్ధికి, ఉపయోగపడేలా చదవాలని మంత్రి సూచించారు.ఉన్నతమైన చదువులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని దేశ భవిష్యత్ ఈనాటి విద్యార్థిని విద్యార్థులపై ఆధారపడి ఉందని మీ తల్లీ తండ్రులు మీపైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు మంత్రి వర్యులు సీతక్క సూచించారు.

## గెలుపు గుర్రాల స్వారీలో, జోరు పెంచిన కాంగ్రెస్





ఘట్కేసర్ 30 ఏప్రిల్ గొంతుక)

మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్, రాజీవ్ గృహకల్పలో, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ఆదేశానుసారంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇంటి ఇంటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.

మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి మద్దతుగా పోచారం మున్సిపాలిటీ రాజీవ్ గృహకల్పలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి ప్రచారం నిర్వహించి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు 5 హామీలను అమలు చేసి ప్రజలకు అందించారని, ప్రజా పాలన నడిపిస్తున్నారని, అదే విధంగా, మిగతా హామీలను కూడా దశల వారీగా అమలు చేస్తారని, మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి, ఇక్కడ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ప్రజలకు వివరిస్తూ, హస్తం గుర్తుకు ఓటు వేసి మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి ని గెలిపించాలని ఓటర్లను కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పోచారం మున్సిపల్ 10 వ వార్డ్ కౌన్సిలర్ బాలగొని వెంకటేష్ గౌడ్, పోచారం మున్సిపల్ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పోచారం మున్సిపల్ ఉపాధ్యక్షులు దేవేందర్ ముదిరాజ్, పోచారం మున్సిపల్ సోషల్ మీడియా కన్వీనర్ నాగరాజు గౌడ్, మాజీ వార్డు సభ్యులు వెంకటేష్, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షుడు వరికుప్పల వెంకటేష్, మేడ్చల్ జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మెట్టు మహేష్ గోకారపు ఆంజనేయులు గౌడ్, మెట్టు నరసింహారెడ్డి, సారంగళ్ళ రమేష్ కుమార్, వంగాల లక్ష్మి, లక్ష్మీ బాయ్, పద్మావతి, సునీత, మహేశ్వరి, భారతి, వనజ, పావని, శోభ, స్వప్న, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కడపొల్ల వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో రాష్ట్రంలో జనగామ కు 4 వ స్థానం



### - ఫలితాల్లో బాలికలదే హవా

గొంతుక ప్రతినిధి/జనగామ:

తాజాగా విడుదలైన పదో తరగతి ఫలితాల్లో బాలికలు సత్తా చాటారని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం తెలిపారు.మార్చి 18 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగిన పరీక్షలలో మొత్తం

5,05,813 మంది పరీక్ష రాశారు.బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత సాధించగా బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణత సాధించారు.మొత్తం ఉత్తీర్ణత 91.31 శాతం కాగా నిర్మల్ (99.05%) టాప్‌లో ఉండగా చివర్లో వికారాబాద్(65.10 శాతం) నిలిచింది' అని ఆయన వెల్లడించారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో 98.16 శాతం తో రాష్ట్రంలో 4 వస్థానంలో జనగామ నిలిచింది,హనుమకొండ 95.99 శాతం తో 10 వ స్థానం, మహబూబాబాద్ 94.62 తో 12 వ స్థానం,ములుగు 94.45 తో 13 వ స్థానం,భూపాలపల్లి 92.96 తో 16 వ స్థానం,వరంగల్ 92.20 శాతం తో 22 వ స్థానం లో నిలిచింది.

# ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ ఎంతో ముఖ్య ఘట్టం

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / మంచిర్యాల్ నియోజకవర్గం



విధులలో చేరిన నాటి నుండి ప్రజాసేవలో అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవి విరమణ ఎంతో ముఖ్య ఘట్టమని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. జిల్లావైద్య-ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ జి.సి. సుబ్బారాయుడు పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా మంగళవారము జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మానోత్సవ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ సభావత్ మోతిలాల్, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు హరిచంద్రారెడ్డి, ఇన్చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత, జిల్లా సంక్షేమ అధికారి కే చిన్నయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, ఆర్. ఎం. ఓ లు భీష్మ, శ్రీమన్నారాయణ, జిల్లా పశు వైద్య సంవర్ధక సంయుక్త సంచాలకులు వై. రమేష్ తో కలిసి పదవి వివరణ పొందుతున్న డాక్టర్ జి.సి. సుబ్బారాయుడును శాలువాలు, పుష్పగుచ్చాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వం ఉద్యోగి పదవీ విరమణ అనేది ముఖ్య ఘట్టమని విధుల్లో చేరినప్పటి నుండి నిరంతరాయంగా ప్రజా సేవలో నిమగ్నమై పదవి విరమణ తరువాత సుఖ సంతోషాలతో శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని అన్నారు. జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారిగా తనకు కేటాయించిన విధుల పట్ల నిబద్ధతతో పనిచేశారని వైద్యాధికారులు వైద్యులు సిబ్బందితో స్నేహభావంగా ఉంటూనే క్రమ శిక్షణతో విధులు నిర్వర్తించేలా పర్యవేక్షించారని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జి. సి. సుబ్బారాయుడు తన జీవితము లోని కొన్ని ముఖ్య సన్నివేశాలను గుర్తు చేసుకుంటూ భావోద్రకానికి గురి అయ్యారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ కార్యాలయ పర్యవేక్షకులు విశ్వేశ్వర్ రెడ్డి, చెన్నూర్, బెల్లంపల్లి, లక్షట్టిపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల పర్యవేక్షకులు డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ రవి, డాక్టర్ శ్రీనివాస్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి

# ప్రక్రియ :: ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

కలెక్టరేట్ సూపరింటెండెంట్ తహసిల్దార్, సరికొమ్ముల సమ్మయ్య పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.



ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కే అనిల్ కుమార్.

ములుగు ఏప్రిల్ 30 బీ మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టరేట్ కార్యాలయ సూపరింటెండెంట్ తహసిల్దార్ సరికొమ్ముల సమ్మయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి లతో కలిసి హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగం విరమణ తప్పనిసరి అని , సరికొమ్ముల సమ్మయ్య కలెక్టరేట్ కార్యా లయ సూపరింటెండెంట్ గా , వెంకటాపురం తహసిల్దార్ గా నిర్వహించిన విధులు ఎంతో ప్రశంసనీయమని తెలిపారు. ప్రతి ప్రభుత్వం ఉద్యోగికి తన జీవితం రెండు భాగాలుగా ఉంటుందని మొదటి భాగంలో ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటూ ఎలాంటి విమర్శలు లేకుండా విధులు , ప్రజలకు సేవలు అందించాల్సి ఉంటుందని, పదవి విరమణ అనంతరం రెండవ భాగం మొదలు ఔతుందని ఈ భాగంలో కుటుంబ సభ్యులతో బంధు మిత్రులతో ప్రశాంత ఉండాలని శేష జీవితం సుఖ సంతోషా లతో గడపలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయ పరిపాలన అధికారి అల్లం రాజ్ కుమార్, తహసీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు , సీనియర్ అసిస్టెంట్లు, కుటుంబ సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే ఈదేశ అభివృద్ధి సాధ్యం:: రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క

మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గారిని భారీ మెజార్టీ తో గెలిపించాలి.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కే అనిల్ కుమార్.



ములుగు ఏప్రిల్ 30: ములుగు మండలం, బరిగలోనిపల్లి గ్రామానికి చెందిన బిజెపి,బిఆర్ఎస్ పార్టీలకు చెందిన కాయిత మొగిలి,కాయిత రాజు,

రానబోయిన నారాయణ స్వామి,మాజీ ఉప సర్పంచులు

కాయిత రాజయ్య,వైనాల రమేష్,పులి భద్రయ్య చిలుక

సురేష్ లతో పాటు 50 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరిక వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క.

ఈ సందర్భంగా మాట్లాడుతూ

ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు పేదల కోసం పోట్లాడే రాహుల్ గాంధీ బడ వ్యాపారులకు ,ప్రజా ధనాన్ని దోచిపెట్టే నరేంద్ర మోడీ కి మధ్య జరుగుతున్న ఎన్నికలు

లక్షల కోట్ల రూపాయలు పేదల దగ్గర పన్నుల పేరుతో వసూలు చేసి కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేసిన మోడీ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో, ప్రజలు బుద్ధి చెప్పాలని

రాహుల్ గాంధీకావాలను

కుంటే యూపీఏ పదేళ్ల కాలంలోనే ప్రధానమంత్రి అయ్యేవారని, కానీ ఏనాడూ ఆయన పదవిని ప్రేమించలేదని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజలను ప్రేమించడం, ప్రజలందరిని కలిపి ఉంచడమే ఆయన లక్ష్యమన్నారు కావున ప్రజలు ప్రజాస్వామిక వాదులు యువకులు విద్యార్థులు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ కి ఓటు వేసి రాహుల్ గాంధీ కి తోడుగా పార్లమెంట్ కు పంపాలనీ సీతక్క అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం !!





- పి. సంజయ్ యాదవ్, శంషాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు
- శంషాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజయ్ యాదవ్ ఆధ్వర్యంలో శంషాబాద్ లో జోరుగా ఇంటింటి ప్రచరాం.

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దమని పి సంజయ్ యాదవ్, సూచించారు.మంగళవారం రాజేంద్ర నగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సంజయ్ యాదవ్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో శంషాబాద్ మున్సిపల్ లోని 21 వ వార్డ్,22 వ వార్డ్ లలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి,తరపున ప్రచారం నిర్వహిస్తున్న శంషాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ నేతలు. కార్యక్రమంలో రంజిత్ రెడ్డి బంధువులు మీనా, గోపి పాల్గొన్నారు. ఇంటింటి ప్రచార కార్యక్రమం జోరుగా నిర్వహించిన. కార్యక్రమానికి స్థానిక అక్రమ్ ఖాన్ మద్దెల, హాజరై ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు 6 గ్యారంటీ పథకాలను అందిస్తున్నామన్నారు. కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు.చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు వివరించారు.ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ బిజెపి నాయకులు వచ్చి ఏవో మాయమాటలు చెప్పితే ప్రజలు నమ్మొద్దన్నారు.ప్రజలు తమ అమూల్యమైన ఓటును హస్తం గుర్తుకే ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో

మహిళా నాయకురాలు మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మీ గుర్తుగా మా గుండెలల్లో నెత్తుటి స్థూపాలు కడతాం




పోరాడే వారికి ఉరికొయ్యలు కొత్తకాదు. మేడే వీరులను ఉరితీసిన కొయ్యలే భగత్‌సింగ్‌నూ ఉరితీశాయి. వాటి సూక్ష్మ రూపం ఒక్కటే. ఆ వ్యవస్థనే రద్దుచేసి ఆ మృతవీరుల ఆశయాలకు కొత్త ఊపిరి పోస్తుంది రేపటి ఉదయం.

చికాగో అమరులకు ఈ మేడే సందర్భంగా ఇంతకు మించిన నీరాజన మేముంటుంది? ఓ యువ కవి రాసిన పై గీత చరణం వయసు తక్కువే. కాని దానిలో దాదాపు ఒకటిన్నర శతాబ్దాల చరిత్ర ప్రతిధ్వనిస్తోంది. పెట్టుబడి పొట్టన పెట్టుకున్న ఆ వీరులను ఇన్నేండ్లుగా ప్రపంచ కార్మికోద్యమం కంటిపాపలకన్నా భద్రంగా చూసుకుంటున్నది. ఉరితీయబడ్డ ఆ శిరస్సులు అస్తమించిన రోజు నుండే ప్రశ్నలెన్నో ఉదయిస్తూనే ఉన్నాయి. దానికి ముందూ, ఆ తర్వాత కూడా ఎందరో కార్మిక నాయకుల్ని, సాధారణ కార్మికులను రాజ్యం మట్టుబెట్టింది. యంత్రాల విధ్వంసానికి పాల్పడ్డ లుడ్డైట్‌లను 1812, 1813లో కాల్చిచంపింది బ్రిటన్ ప్రభుత్వం. ఆ దేశ సిఆర్‌పీసీనే సవరించి యంత్రాన్ని ధ్వంసం చేసినా ఉరిశిక్షలు ఖాయం చేసింది. 1971లో పారిస్ కమ్యూన్‌ను అణిచివేసేందుకు విమానాల ద్వారా బాంబులు కురిపించింది ఫ్రెంచ్ ప్రభుత్వం. ఇవి 1886కు ముందు ఘటనలు. 1940ల్లో నాజీ నరహంతకులను ఎదిరించేందుకు సోవియట్ పౌరులు రెండు కోట్ల మంది ఆహుతయ్యారు. వారి రక్తతర్పణే లేకుంటే వలస వ్యవస్థ కూలిపోయేఉండేది కాదు. మన దేశంతో సహా ఎన్నో దేశాలు సామ్రాజ్యవాద దాస్య శృంఖలాల నుండి విముక్తి పొందేవేగావు. వేటికవే సాటిలేని త్యాగాలవి.

అయినా, మేడే అమరులెందుకు చిరస్మరణీ యులుగా నిలిచారు? ఎందుకంటే, వారు సవాలు చేసింది పెట్టుబడిదారీ వ్యవస్థను. ఆ వ్యవస్థకు ఇంధనం అదనపు విలువ. ఆనాడు అదనపు విలువ పిండుకోవడానికి అధిక పనిగంటలు ప్రధాన సాధనం. అందుకే దాన్ని రక్తపుటేరుల్లో ముంచెత్తారు ఆనాటి అమెరికన్ పాలకులు. పెట్టుబడిదారులు తమ దోపిడీ పద్ధతులను ఎప్పటికప్పుడు పదును చేసుకున్నట్లే, కార్మికవర్గమూ రాటుదేలాలి కదా! ప్యారిస్ కమ్యూన్ వైఫల్యం తర్వాత కార్మిక, కర్షక ఐక్యత కీలకంగా ముందుకొచ్చింది. కార్మికవర్గం తనను తాను విముక్తి చేసుకోవాలంటే ఇతర కష్టజీవుల్నీ విముక్తి చేయాలి. "మధ్యయుగాల్లో మున్సిపాలిటీలను, కమ్యూన్‌లను ఉపయోగించుకుని ఫ్యూడల్ ప్రభువులపై విజయవంతంగా తిరగబడింది పెట్టుబడిదారీ వర్గం. అలానే ట్రేడ్ యూనియన్‌లను ఉపయోగించి పెట్టుబడిదార్లపై కార్మికోద్యమం దాడి చేయాల"ని మార్క్స్ ఆశించాడు. మన ట్రేడ్ యూనియన్ ఉద్యమం ఏ స్థాయిలో ఉందో నేడు మనం సమీక్ష చేసుకోవడం మేడేకు శోభనిస్తుంది.

తెలుగు రాష్ట్రాలకు మే 13 కీలకం. విశ్వ గురువు వేషధారణో, జి-20 పటాటోపమో, 3వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందన్న ప్రచారమో విని, చూసి ఆ ఒక్క రోజూ ఏమరుపాటుకు లోనైతే దేశ ఆర్థిక వ్యవస్థ కార్పొరేట్ల వశమవడమేకాదు, భారత రాజ్యాంగమే మనువు పాలబడ్తుంది. ప్రభుత్వరంగ పరిశ్రమలు, ప్రభుత్వ సేవలు కలికానికి కూడా కనపడకుండా పోతాయి.

ఇటీవల ప్రచురితమైన సీఎస్‌డీఎస్-లోక్‌నీతి సర్వే ఈ ఎన్నికల్లో ఆర్థికాంశాలే కీలకం కానున్నాయని తేల్చింది. పరిమితమైన ఉపాధి అవకాశాలు, ఆకాశాన్నంటుతున్న ధరలు, పెచ్చరిల్లిన అవినీతి, పెరిగిన గ్రామీణ దారిద్ర్యం, దిగజారుతున్న గృహ వినియోగం కీలకంగా మారనున్నాయని ఆ సర్వే తేల్చింది.

మరోసారి ఎన్నికల సమరాంగణాన మేడే వచ్చింది. కేంద్ర పాలకుల పుణ్యాన సాధించుకున్న హక్కులు, పెట్టుబడి కోసం వధ్య శిలపై ఎక్కించబడ్డాయి. ఇప్పటికే ఎన్నో బలయ్యాయి కూడా. సాంకేతికంగా రేపు "మోడీ 3.0" పాలన వస్తుందా లేదా అనేదానికంటే కార్పొరేట్ స్వామ్యాన్ని అంతమొందించే దిశగా కార్మికోద్యమం సాగాలి. పోరాడేవారికి ఉరికొయ్యలు కొత్తకాదు. మేడే వీరులను ఉరితీసిన కొయ్యలే భగత్‌సింగ్‌నూ ఉరితీశాయి. వాటి సూక్ష్మ రూపం ఒక్కటే. ఆ వ్యవస్థనే రద్దుచేసి ఆ మృతవీరుల ఆశయాలకు కొత్త ఊపిరి పోస్తుంది రేపటి ఉదయం.